శ్రీః

పండితులకు మాత్రము. ]

# కామకళానిధి

అను

# శృంగారశాస్త్రము

(నెల్లూరి శివరామ కవి ప్రణీతము)


ప్రకాశకుడు

గంటి సూర్యనారాయణ శాస్త్రి

7, తంబుశెట్టివీధి

మద్రాసు.

*

శ్రీః

# ఆంధ్ర పండితుల కొక మనవి.

3278

ఆంధ్ర సారస్వత ప్రపంచమున నెన్నియో యుద్గ్రంథములు తాళపత్రములపై లిఖియింపంబడి, పండితబృందమున కందుబాటుగాక ప్రకటించుటకు తగు సహాయములేక శిథిలమగుచు, చెదపురుగుల కాహారమగుచు, నాంధ్ర వాఙ్మయము నభివృద్ధిపొందింపజాలక యున్నవిషయము యాంధ్ర పండితులందరికి విదితమైయున్నది. ఇట్టి దుస్థితిని తొలంగించుటకును

ఆంధ్రవాఙ్మయప్రపంచమును అభివృద్ధిపరచుటకును, ఆంధ్ర సారస్వతప్రవాహమును సర్వత్రప్రవహింపజేయుటకును, నిశ్చయించి

నవరసములలో శృంగారరసమగ్రగణ్యంబగుటంజేసి, ప్రథమమున శృంగార రసభరితమగు శ్రీ నెల్లూరి శివరామకవి ప్రణీతమగు కామకళానిధి అను యీ శృంగారశాస్త్రమును ప్రకటించి పండితలోకమునకు సమర్పించుచున్నాను. ఈశాస్త్రగ్రంథమును యథామాతృకముగ ముద్రించితిని. మాతృకలో లభించనిపదములకు చుక్కలు పెట్టి విడచిపెట్టితిని. ఇందలి గుణదోషములు పండితులు పరిశోధించి తెలియజేయగలందులకు కోరుచున్నాను. ఈ మహాకవి నామగోత్రాదు లీక్రిందిపద్యమువలన సహృదయులకు విశదముకాగలదు.

చ. హితుడవు పాకనాట నుతికెక్కిన నెల్లురి వంశజాతుడీ
వతులితసాహితీపటిమ యాదవరాఘవ పాండవీయమన్
గృతిగలవీరరాఘవ కవీంద్రసుతుండవు కొద్దివాడ వే
తతమతి సంస్కృతాంధ్రకవితా నిరతా శివరామసత్కవీ

ఈమహాకవి యీశాస్త్రగ్రంథమును చతుర్థ పురుషార్థమగు మోక్షసాధకంబుగ రచియించినట్లు యీక్రిందివాక్యములవలను తెలియగలదు.

"అట్టి మదనదేవాధిష్ఠితంబగు తృతీయ పురుషార్థంబు పరలోకసాధనంబగు ధర్మశాస్త్రంబుకన్న నిహలోకసాధకంబగు కామశాస్త్రంబు మతిమంతులగువారికి మోక్షసాధకంబగు నది యెట్టులనిన;—

"ధర్మావిరుద్ధోలోకేస్మిన్ కామోస్మి భరతర్షభ"

అను భగవద్వచన ప్రామాణ్యంబున ధర్మార్థంబులననుసరించిన కామంబు కామత్వంబునొసంగు. స్వకాంతామాత్రకృత కామకళా విశేషంబుల బుత్రసంతతిగల్గుటంజేసి పరలోకసాధకంబగు గార్హస్థ్యధర్మంబున సౌఖ్యావహంబగుట సిహలోకసాధకంబగు. మఱియు జ్యోతిష్టోమాదులకు నవియు! ఫలంబులగుటను, "అపుత్రస్యగతి ర్నాస్తి స్వర్గోనైవచ నైవచ" అను వచనంబునకు విషయంబనియును, గామశాస్త్రంబు గ్రాహ్యంబని కాదవాత్స్యాయనాది మహామునులు దీనిగొధంబు తేటపరచిరి." ఈమహాకవి కవిత్వమునుగూర్చి యొక్క వాక్యమువ్రాసి విరమించెదను.

ఈతని కవితాలలామ మృదుమధురపద విలసితయై, భావగాంభీర్య భాసురయై పద్మినీజాత్యాది పద్మినీజనులతో చాతీతిబంధప్రాకార విరాజితమగు మదనసామ్రాజ్యమున బ్రహ్మానందముగ నతిమనోహరముగ గ్రీడించు కోమలాంగులకు కులుకులు నేర్పుచున్నది.

ఈ గ్రంథాంతమున "కామకళ" అను నామంబున బ్రాచీనాధునిక మహాకవులచే రచియింపబడి ముద్రించిన గ్రంధములనుంచి కొన్నిపద్యములను సుజన మనోవికాసమునకుగాను ముద్రించితిని. ఆంధ్రపండితబృందము ప్రాచీనగ్రంధములను బ్రకటించి ప్రకాశకులకుకూడ కొంత సహాయముగావించి యాంధ్రసారస్వతము నభివృద్ధిపరచగలందులకు బ్రార్థించుచున్నాను.

చెన్నపురి.
అక్షయ వైశాఖశుద్ధ
సప్తమి ; బుధవారము

గంటి సూర్యనారాయణ శాస్త్రి.

# కామకళానిధి—విషయసూచిక.

## ప్రథమాశ్వాసము


| | | |
|---|---|---|
| | | పేజీలు |
| 1 | గ్రంథాదిని మంగళాశీర్వాదపద్యములు | 1-2 |
| 2 | గురువందనము | 3 |
| 3 | సుకవివందనము | ,, |
| 4 | కుకవినిందనము | ,, |
| 5 | ప్రబంధరచనావినిశ్చయము | ,, |
| 6 | జయసింహభూపతి కొలువు దీరి గ్రంథకర్తను బిలిపించుట | 4 |
| 7 | గ్రంథకర్తను కామకళానిధిని రచింప బ్రోత్సహించుట | ,, |
| 8 | కామకళానిధికి జయసింహభూపతిని కృతిపతిగా నిశ్చయించుట | 5 |
| 9 | కృతిపతి వంశాభివర్ణనము | 5-21 |
| 10 | షష్ఠ్యంతపద్యములు | 21-22 |
| 11 | మన్మథప్రశంస | 23 |
| 12 | కామపురుషార్థముయొక్క ఆధిక్య ప్రశంసనము | 24 |
| 13 | ఇందులకు గీతాశాస్త్రాదుల సమర్థన వాక్యములు | ,, |
| 14 | కామానందమే పరచిదానందమనుట | 25 |
| 15 | అయ్యది శాస్త్రవిజ్ఞానము లేనిది దుర్లభమనుట | ,, |
| 16 | రతిశృంగారముల నిర్వచనము | ,, |
| 17 | వానికి నాయికానాయకులే కారణమనుట | 26 |
| 18 | నాయకభేదముల నిరూపణమును పురాణకథలనుండి నిరూపించుట | పే. 26 |
| 19 | భద్రజాతినాయకుని విధము | 27 |
| 20 | కూచిమారుని రీతి | 28 |
| 21 | పాంచాలజాతి నాయకుడు | 29 |
| 22 | దత్తజాతి నాయకుడు | 30 |
| 23 | నాయికాజాతులు | ,, |
| 24 | పద్మిన్యాదిప్రముఖభేదములు వాని యుదాహరణములు | 30 |
| 25 | పద్మినీజాతిస్త్రీలలక్షణములు | 31-33 |
| 26 | పద్మినీ జాతి వరించెడిపురుషులు | 33 |
| 27 | చిత్తినీజాతిస్త్రీల లక్షణములు | 34 |
| 28 | వారు వరించెడిపురుషులు | 35 |
| 29 | శంఖినీజాతిస్త్రీలలక్షణములు | 35-36 |
| 30 | వారువరించెడి పురుషులు | ,, |
| 31 | వారురమించెడి వేళలు | 37 |
| 32 | హస్తినీజాతిస్త్రీలలక్షణములు | ,, |
| 33 | వారురమించుపురుషులు వేళలు | ,, |
| 34 | దత్తజాతినేర్పరించే రీతి | 38 |
| 35 | దేవసత్త్వాది నాయికాభేదములు | ,, |
| 36 | దేవసత్త్వలక్షణము | ,, |
| 37 | గాంధర్వసత్త్వలక్షణము | ,, |
| 38 | యక్షసత్త్వలక్షణము | 39 |
| 39 | మనుష్యసత్త్వలక్షణము | ,, |
| 40 | పిశాచసత్త్వలక్షణము | ,, |
| 41 | కాకసత్త్వలక్షణము | ,, |
| 42 | ఖరసత్త్వలక్షణము | ,, |

| | పేజీలు |
|---|---|
| 43 నాయికలో వాతప్రకృతి భేదము | 40 |
| 44 ఆశ్వాసాంత పద్యములు | 40-41 |


## ద్వితీయాశ్వాసము


| | పేజీలు |
|---|---|
| 45 నాయికా నాయకుల ప్రకృతి భేదములు | 42 |
| 46 శ్లేష్మప్రకృతి నాయికా లక్షణం | 42-43 |
| 47 పైత్యప్రకృతి నాయిక లక్షణము | 44 |
| 48 వాతప్రకృతి నాయిక లక్షణము | ,, |
| 49 శ్లేష్మప్రకృతి నాయికులకు అనుకూలమైన ఋతువులు. | ,, |
| 50 యోని ప్రమాణమును బట్టి హరిణ్యాది భేదములు | ,, |
| 51 హరిణీజాతి నాయికా లక్షణము | 45 |
| 52 అశ్వజాతి నాయికా లక్షణము | 46 |
| 53 హస్తినీజాతి నాయికా లక్షణము | 47 |
| 54 సర్వవిధ నాయికా జాతుల లక్షణముల సమన్వయము. | ,, |
| 55 నాయికా సామాన్యలక్షణము | 48 |
| 56 బాలా ప్రౌఢాది నాయికల స్వభావములు | ,, |
| 57 బాలాస్వభావములు | 49 |
| 58 ప్రౌఢాస్వభావములు | ,, |
| 59 వృద్ధాస్వభావములు | ,, |
| 60 చూలీదత్తుని మతానుసారముగా బాల్యాదుల అవధులు | ,, |
| 61 ఇందులో నందికేశుని భిన్నాభిప్రాయములు | 50 |
| 62 సులభముగా లొంగెడు నాయికలు | 50-51 |
| 63 ప్రీతిభేదములు | 51 |
| 64 నైసర్గిక వైషయిక ప్రీతులు | ,, |
| 65 విరక్తి నాయికా లక్షణములు | 52 |
| 66 విరక్తి హేతువులు | 52-53 |
| 67 ప్రథమసంగమభావములు | 53 |
| 68 స్త్రీలకు రతి అష్టగుణితమనుట | ,, |
| 69 దేశధర్మముల ననుసరించిన స్త్రీల ప్రవృత్తులు | 54 |
| 70 మధ్యదేశ స్త్రీల ప్రవృత్తులు | 54 |
| 71 అభీర దేశస్త్రీల ,, | ,, |
| 72 లాట ,, ,, | ,, |
| 73 ఆంధ్రకర్ణాటదేశ స్త్రీల ప్రవృత్తులు | ,, |
| 74 కోసలదేశ ,, | 55 |
| 75 ద్రుమళయాళ ,, | ,, |
| 76 మహారాష్ట్ర వంగ గౌడ అంగరాజ్య కామరూప దేశస్త్రీల ప్రవృత్తులు | ,, |
| 77 వనదేశ స్త్రీల ప్రవృత్తులు | 56 |
| 78 గుజరాతి ,, | ,, |
| 79 సాగరానూప త్రిలింగ దేశ స్త్రీల ప్రవృత్తులు | ,, |
| 80 సౌవీరదేశ కాంభోజ పాండ్యదేశ స్త్రీల ప్రవర్తనలు | 57 |
| 81 కాశ్మీర గాంధార స్త్రీలవర్తనలు | ,, |
| 82 చంద్రకళాము | ,, |

| | పేజీలు |
|---|---|
| 83 వానికి శుక్లపక్ష కృష్ణపక్ష తిథులను సంచరణరీతి | 58 |
| 84 చంద్రకళను జారించురీతులు | 59 |
| 85 ఇందు మంత్రతంత్రాదులు | 60 |
| 86 ,, అంగన్యాసాదులు | ,, |
| 87 ,, గోణీపుత్రుని మతము | 61 |
| 88 ఇంగువాత్స్యాయనుని మతము | 61-63 |
| 89 చిత్రినికి కళలు వెచ్చురీతి | 64-65 |
| 90 శంఖినికి ,, ,, | 65-66 |
| 91 హస్తినికి ,, ,, | 66-69 |
| 92 ఫణిభోగలక్షణము | 69-70 |
| 93 ఆశ్వాసాంతపద్యములు | 71 |


## తృతీయాశ్వాసము


| | |
|---|---|
| 94 పురుషులలో శశాదిభేదములు | 72 |
| 95 శశజాతిపురుషుడు | 73 |
| 96 వృషజాతి ,, | ,, |
| 97 రతిభేదములు | 74 |
| 98 సమరతి మొ॥ లక్షణములు | 74-76 |
| 99 అసవభేదములు | 77 |
| 100 బంధభేదములు | 77 |
| 101 అందున్నపాధిసాధ తిలతండులములు | ,, |
| 102 ఆలింగనభేదములు | 78 |
| 103 ఊరూపగాఢ క్షీరనీర వల్లరీవేష్టితాదులగు ఆలింగనములు | 78-79 |
| 104 చుంబనభేదములు | 80 |
| 105 నిమీలితతిర్యగుత్తరోష్ఠాదులు | 80-81 |
| 106 దంతక్షతములు | 82 |
| 107 ఘురిశార్ధ చంద్ర మయూర శశప్లుతోత్పల చిత్రాదులు | 82-83 |
| 108 దంతక్షతభేదములు | 84 |
| 109 నఖక్షతదంతక్షతాదుల్లో గమనింపవలసిన విశేషములు | 84 |
| 110 కచాకర్షణములు | ,, |
| 111 భుజంగవల్లీ తురంగరంగాదులగు అందలి ఆకర్షణలక్షణములు | 84 |
| 112 తాడనభేదములు | ,, |
| 113 పతాకబిందు మాలాదులగు తాడనముల లక్షణములు | 84-86 |
| 114 ఆశ్వాసాంతపద్యములు | 87 |


## చతుర్థాశ్వాసము


| | |
|---|---|
| 115 బంధభేదములు | 88 |
| 116 ముప్పదినాల్గుబంధముల పేర్లు | 89 |
| 117 గ్రామ్యనాగర కావి బంధ లక్షణములు | 90 |
| 118 వీటికితగిననాయికానాయకులు | ,, |
| 119 ఇంద్రకవిజృంభితబంధములు | 91 |
| 120 వీటికితగినవారు | [illegible] |
| 121 పార్శ్వసంపుటితబంధము | ,, |

| | ఫేజీలు |
|---|---|
| 122 పీటికితగిన నాయకా నాయికులు | 92 |
| 123 సువర్ణనాభుని బంధములు. తల్లక్షణములు | 91-92 |
| 124 గోణికాపుత్రుని ,, | 93 |
| 125 వాత్స్యాయనుని ,, | 94 |
| 126 నందికేశ్వరుని ,, | 95-97 |
| 127 కూచిమారుని ,, | 98-101 |
| 128 స్థితాదిబంధములు వాని లక్షణములు | 102-104 |
| 129 వైధేతిబంధములు- తల్లక్షణములు | 104-10[illegible] |
| 130 వ్యానతబంధములు ,, | 106-109 |
| 131 విపరీతబంధములు వాని భేదములు వానిలక్షణములు | 109-112 |
| 132 ఆశ్వాసాంతపద్యములు. | |
| పరిశిష్టములు | |
| 133 గామకళ | 112-168 |



త్వరలో వెలువడనున్నది

సరసకవిత్వచాతురీధురీణుడగు, వెలిదండ్ల వెంకటపతిసుహాకవికృత

# శృంగార

# రాధామాధవ సంవాదము

రాధామాధవుల శృంగార సరససల్లాపములు సంవాదరూపముగ తేటతెలుగున చక్కగ వ్రాయబడిన ప్రాచీనగ్రంధము.

ఇట్టి సర్వాంగసుందరమగు గ్రంథము ఇంతవరకు ఆంధ్ర దేశమున వెలువడలేదని ఘంటాపథముగ జెప్పగలము. వలయువారు ముందుగనే వ్రాసి ఆర్డర్లు రిజిస్టరు చేయించుకొనవలయును.

500 ప్రతులు మాత్రము ముద్రించుచున్నాము.

పెదరైవ్రైట్ పేపరు. ప్యారీస్ బైండు, లండన్ రాయల్ అడిషన్. పోస్టేజితో రు. 2-6-0 గ్లేజుకాగితము గ్లాసీబైండు ఇండియా అడిషన్ పోస్టేజితో రు. 1-6-0.

శ్రీ

# కామకళానిధి

## ప్రథమాశ్వాసము

శ్రీగౌరీసతి పెండ్లివేళ స్వశిర
స్సీమంత చంద్రాంతకో
ద్యోగాత్మాకృతి యన్యకాంతయని తా
నూహింప రత్నాంకురా
భోగశ్రీ శుభకాధృతిన్ మరుగుగా
బూనిందు దేవుండు ని
త్యాగారస్థితి ప్రోచుగాత జయసిం
హస్వామి నెల్లప్పుడున్

౨. ప్రాంచామంచన ప్రీతినుంచి యమరుల్
పట్టాభిషేకంబు గా
వించన్ జానకి మోముక్రేఁగనుఁగవన్
వీక్షించుచో బద్మ రా
గాంచత్కుట్టిమభూమి నీడఁగని మా
నానక్తగా దేవి దన్
గాంచన్నవ్వు విభుండు ప్రోచు జయల
క్ష్మీసింగలాధీశ్వరున్

చ. చరమచరమ్ములనాదగిన సర్వజగమ్ముల కంతరాత్మయై
యారయఁనభిన్నుఁడయ్యు వివిధాకృతులఁ జగమున్ సృజించుచున్
సరసతసర్వశక్తియగు శారదతో విహరించుధాతను
స్థిరమతి మత్కృతీశు జయసింహధరాధిపుబ్రోచుగావుతన్

సీ. ముకుటరత్నప్రభా ముద్రితేందు కిశోర
కాంతి చేర్చుక్కలతో రంతుసేయు
మూర్ధప్రవాళాగ్ర ముక్తాగుళుచ్ఛంబు
బాలికాపాళితో వాదువెన్న
చారుప్రవాళ ప్రసారికారాగంబు
చేకట్లకోకకాంత చెల్వునింప
తంత్రికావాదనోద్ధత హేమజీవక
చ్ఛవినఖాంశువులతో సౌరుగుల్క
విభున కనురాగమొల్క శేవిధములైన
రాగముల మేళగతులను రంగురక్తు
లొలుక వల్లకి వాయించు నలువచెలువ
విద్యల నొసంగు జయసింగవిభున కెపుడు.

చ. హరునిశిరంబునందు గల యైందవరేఖనుజూచి కేతకం
బరుదిది తీసి యిమ్మనుచు నారడిబెట్టి తలఁ స్పృశించు న
ప్పరుగనినవ్వునవ్వ నటివా కొనుమంచును......
.........ననవద్య కృపామతిఁ బ్రోచుఁగావుతన్॥

మ. సకలాంధ్రోక్తుల కాంధ్రపాణినియనన్ ...
..... న్ననయాంబుకొల్లకై భాష్యంబుగావించి దే
శికుడై రాజులచేతఁబూజగొను నాశేషాచలర్షిన్ని వృ
త్తికులస్వామిని మద్గురుం గొలుతు భక్తిన్మానసాబ్జంబునన్

కం. ఆదిమకవులన్ వాల్మీ
క్యాదుల నాంధ్రులగు నన్నయాదుల మదిలోఁ
బాదుకొలిపి యఘనాశను
లై దనరినబుధులఁదలఁతు నతిమోదమునన్.

క. పరపదర తౌద్ధృతమతి
నరయుచును దదార్జవంబు నందక శక్తిం
భరవృత్తి మెలఁగుకుకవుల
పరుషతరార్భటులఁ జక్కఁబరుప న్వశమే!

వ. అని యిష్టదేవతా వందనంబును, సుకవిజనాభి నంద
నంబును కుకవి నిందనంబును గావించి సముచిత మనీష సకల
జనగ్రాహ్యంబుగానొకప్రబంధంబు రచియింప నిశ్చయించియున్న
సమయంబున.

సీ. ఒకవంక గోవిదప్రకరంబుబహుశాస్త్ర
ఫక్కికల్మిగుల నుపన్యసింప
నొకచాయ సత్కవి వ్యూహంబు బహువిధ
రచనావిశేషముల్ ప్రచురపరుప

నొకమేరఁ జేరి గాయకులు మేనులుపల్ల
వింప సంగీతంబు వినికిసేయు
నొకచెంత సామాజికకులంబు సమయంబు
తెలిసి కార్యంబులు తెలియ బలుక
సరసచుక్కలలోనున్న చంద్రుకరణిఁ
బ్రజలకెల్లను గన్నుల పండువుగను
నిండుకొలువుండు జయసింహమండలేంద్రుఁ
డాశ్రితుండగు నను గాంచి యాదరమున.

ఉ. హితుఁడవు పాకనాటి నుతికెక్కిన నెల్లురివంశజాతుఁ డీ
వతులితసాహితీపటిమ యాదవరాఘవపాండవీయముఁ
గృతిగలవీరరాఘవ కవీంద్రసుతుండవు కొద్దివాఁడవే
తతమతిసంస్కృతాంధ్ర కవితానిరతా శివరామసత్కవీ!

కం. హితమతిఁ బండితపామర
మతమై పురుషార్థమై సమంచిత మానా
తత కామకళానిధిఁ గృపఁ
జతురత రచియింపవలయు సరసులు మెచ్చన్

వ. అని సగౌరవంబుగా వికచారుణాబ్జసమరసంబులైన కరుణావలోకనంబుల నాలోకించుచు మణిభూషణకదంబ జాంబూనదాంబరాడంబరసమంచితంబుగాఁ గర్పూర తాంబూలంబు వెట్టినం బట్టి సకలజనులకు నావశ్యకంబైన పురుషార్థంబు కామ

శాస్త్రంబదియును బహుమతంబుల సంకీర్ణంబగుటను గీర్వాణ భాషామయంబగుటను సర్వసాధారణంబు గాదు; కావున నది త్రిలింగభాషా రచితంబైనం జేటపై యిక్కలికాలంబున కనురాగసౌహృదకరంబై గ్రాహ్యంబై నరక్షణీయంబై యొప్పుబహు కాలంబునిలువ నద్దానన్యశంబు గలుగునని నిశ్చయించి యీ కృతికిఁ బ్రారంభించితి నేతదాదియందుఁ దదీయ వంశావతారం బభివర్ణించెద.

సీ. అఖిలజగత్స్రష్ట యగుకశ్యపబ్రహ్మ
గణుతింప నెవ్వాని కన్నతండ్రి
నమదరాక్షసహారి శతకోటిరమణీయ
దోర్బలుం డెవ్వానితోడఁబుట్టు
వలఘు చతుర్వర్గ ఫలహేతువగు నాగ
మత్రయం బెవ్వాని మాన్యమూర్తి
సృష్టిస్థితిలయ ప్రసిద్ధులౌ ముమ్మూర్తు
లరయ నెవ్వాని మూర్త్యంతరంబు

లెవ్వడుగభస్తితతివర్ష హిమఘనాత
పములఁ గల్పించి లోకైకబంధుఁడయ్యె
నతఁడు పొగడొందు సర్వదేవాధికుండు
భవ్యతేజోమయాత్ముండు భాస్కరుండు.

క. అతఁడఖిల లోకధర్మ
స్థితికై సంజ్ఞాఖ్యనైన చెలియందుఁగనెఁగా
సుతునతఁడు సవర్ణునకీ
ర్తితుఁడై సూర్యాన్వవాయ దీపకుఁడయ్యెన్

క. వానికి నిక్ష్వాకువు మొద
లైన మహామహులు గలిగిరతిరథులు కళా
మానితు లనఘులు పదుగురు
సూనులు దిక్కలితకీర్తి సూనులు వరుసన్.

క. ఆయిక్ష్వాకు కులంబున
శ్రీయుతులు దిలీప రఘు హరిశ్చంద్రకకుత్
స్థాయు స్సగర భగీరథు
లాయతమతు లుదయమందిరతుల ప్రౌఢిన్.

గీ. వారికులమునఁగలిగె నవార్యబలుడు
భోసలాభిధధాత్రీ ప్రభుం డతండు
హితమతి మహారటదేశంబునేలుచును య
శంబుదిక్కుల నించె భాస్వరవిభూతి.

గీ. అతనిపేరిట నాభోసలాన్వయంబు
భోసలకులంబనంగను పొగడుగనియె
నతనికి పురోహితుడు గాధిసుతుఁడుగాన
ధాత్రి నతనికిఁగౌశిక గోత్రమమరు.

మ. అలగోత్రంబున సంభవించి సకలా
శాధీశకోటీర వి
స్తులమాణిక్య విభాచయారుణ
నఖస్ఫూర్తి స్ఫురత్పాదపీ
ఠలసద్వామ విభూషితావితతి యా
థప్రౌఢి మాలోజి భూ
తలనాథుండు విరాజిల్లె నకల వి
ద్యాభోజుండై యిద్ధరన్.

సీ. సకలలోకవ్యాప్త సంపూర్ణచంద్రాయ
మాననిర్మల యశోమండలంబు
అవపణంబు మహాబాడబీకృత
ప్రబలప్రతాప ప్రభాచయంబు
సతతవిశ్రాణన సంతృప్తనవనిధి
లాలితలోకపాలకగణంబు
రణరంగనిర్జితారాతిభూమానాథ
మందీకృతదినేశ మండలంబు
గాంగం జతురబ్ధివేష్టిత క్ష్మాతలంబు
పాలనము సేసె నెవ్వాండు బాహుశక్తి
నతండు చెలువొందు సకలధర్మానుసారి
రమ్యగుణహారి మాలోజిరాజశౌరి.

గీ. అతఁడు శంభుమహాదేవు నధికభక్తిఁ
గొలిచి యాతని ప్రసాదంబువలన నలఘు
పుత్రపౌత్రాభివృద్ధియు భూరిరాజ్య
సంపదలుగాంచి జగతి ప్రశస్తిగనియె.

గీ. అమ్మహారాజు తనకు నర్ధాంగలక్ష్మి
యగు సుదామవియందు శాహక్షితీశుఁ
గనియె వాసవుడా శచీకాంతయందు
ఘనజయంతునిగాంచిన క్రమముదోప

శా. ఆశాహక్షితిపాలకుండు నిజబాహాజాగ్రదుగ్రాసి ధా
రాశీర్ణప్రతిపక్షభూమిభృదురఃప్రాలిప్తగోరోచనా
శ్రీశోణప్రచురప్రతాపరుచియై శిష్టావళీరక్షకుం
డై శాసించె ధరాతలంబు నయవిద్యాపారగుల్ మెచ్చ గన్.

గీ. తనదుభుజశక్తియును శౌర్యధైర్యమహిమ
గాంచి డిల్లీశ్వరుఁడు సంతసించి చెల్మి
నాప్తుఁడై మహారాజవిఖ్యాతి నొసఁగ
స్థిరతరవిభూతిచేతఁ బ్రసిద్ధిగనియె.

వ. మరియు నతండు :

సీ. శివనామకీర్తనాంచితము జిహ్వాగ్రంబు
బహుపాకరుచుల నెబ్భంగిగనునొ

శంభుమూర్తీక్షణాసక్తముల్ నేత్రముల్
వివిధప్రపంచ మేరీతిఁగనునొ?
హరకథాకర్ణనాయత్తము లక్కర్ణముల్
రాజకార్యంబు లేరీతిఁగనునొ?
పరమేశ్వరార్చనా నిరతముల్ హస్తముల్
నిత్యకృత్యంబు లేనియతిఁగనునొ?
అరయ సర్వజ్ఞుఁడతఁడు చిత్తాభిరూఢ
శంకరుండయ్యెనని తను జనులువొగడ
రాజఋషితుల్యుఁడై కడు ప్రౌఢిఁగాంచె
నీశ్వరశంభుండు శాహ మహీశ్వరుండు.

క. అలఘునుఁడు గుహుఁడు శుభలీ
లలవల్లీ దేవసేనలం బరిణయమై
వెలయుఁగతి జిజాదేవిని
దులజాదేవిని ముదంబుతో వరియించెన్.

గీ. అలజిజాదేవియందు మహానుభావు
డగు శివాజినృపాలు వీరాధివీరుఁ
డై నశరభోజిరాజు నుదారలీల
నిద్దరు కుమారులనుగాంచె నెసకమొసఁగ.

క. తులజాంబిక యగు రెండవ
లలనామణియందుఁగనియె లాలితవిభవో

జ్జ్వలు నేకోజి మహీవిభుఁ
గలశాంబుధి పూర్ణచంద్రుఁ గాంచిన మాడ్కిన్

క. ధారలలో నగ్రజుఁడగు
సారమతి శివాజిరాజచంద్రుఁడు బాహా
ఘోర కరవాల ధారా
దారిత ముష్కర తురుష్కతతిస్థై వెలసెన్.

ఉ. అతఁడు ద్వేలభుజాబలాఢ్యుఁడు తురుష్కాధీశుఁడౌ పాదుషా
నతిశౌర్యాప్తిఁ దృణీకరించి బహుదేశాధ్యక్షులం గూర్చి సం
తతధాటీగతి హస్తిపట్టణముపై దండెత్తి పోరాడి ని
ర్జితఢిల్లీశ సమాఖ్యఁ జెందె నృపతిశ్రేణుల్ ప్రశంసింపఁగన్

సీ. ఏవీరు తేజోదినేశున కౌరంగజేబు పా
చ్ఛా ఘూకశిశుక మయ్యె
నేధీరు సాయకాహికిఁ గ్రూరపారసీ
కకులంబు మూషిక ప్రకరమయ్యె
నేరాజు హయకోటి పోరాడ గోలకొం
డబిజాపురంబులు తావులయ్యె
నేశూరుకీర్తిను ........
యంబు కరతలామలకమయ్యె
నెవ్వఁడేకాతపత్రమై మెసఁగ ధరణి
నేలుచును ఛత్రపతియన మెప్పుఁగాంచె

నతఁడు విలసిల్లు సకలవిద్యావివేక
భాస్వరుండు శివాజిభూపాలకుండు.

ఉ. ఆతనితమ్ముఁడా మహావకళానిధుఁ డుజ్జ్వలకాంతిశాలి వి
ఖ్యాతయశుండు ధైర్యతుహినాచలుఁ డున్నతసత్త్వుఁడంగనా
మోహనపంచబాణుఁడు ఘనుండుకుమారనిభుండు శంభుజిత్
క్ష్మాతలనాయకుండుఁ గరిమన్ విలసిల్లె ప్రజల్ నుతింపఁగన్.

క. ఆవీరున కనుజుఁడు వి
ద్యావినయ వివేకశాలి యగు నేకోజీ
క్ష్మావిభుఁడు వెలయు నిజ తే
జోవిముఖిత శూరుఁడగుచు సూరులు మెచ్చన్

సీ. ఏ మహోన్నతుని తేజోమండలము ధాత
కవిరతోదితకమలాప్తుఁడగును
ఏరాజు కీర్తి ప్రభారాశిశంభు మూ
ర్ధస్థితేందునకు బూర్ణతఁ ఘటించు
ఏ విభుదానధారావారిపూరంబు
జలనిపూరణ కా[illegible]రసియగును
ఏ మహోన్నతు సద్గుణామ [illegible]
న్మూర్తి సజ్జన కర్ణభూషణతఁ బూను

నతఁడు చెలువొందు నిఖిలరాజాధిరాజ
రాజకోటీరరత్న నీరాజితాంఘ్రి
రణతలక్షీరీటి విముఖితారాతికోటి
సాంబశివమూర్తి యేకరాట్చక్రవర్తి.

సీ. పారసీకారట్ట బాహ్లికాజానేయ
ఘోట్టాణదట్టముల్ గొలిచినడుప
డండెత్తి నర్మదా దక్షిణావని సీమఁ
గల భూపతులనెల్లఁ గలచిఁ వైచి
చేరి కర్ణాటకక్షితి బెంగుళూరిలో
నిలచి వింధ్యాచలతలమునందు
నతుల పంచ ద్రావిడాధీశ జయకృతా
క్షరపంక్తితో స్తంభమునిచి
మరియు మైసూరిబలముచే మగ్నుఁడైన
పాండ్యరాజును రక్షించి ప్రబలుఁడగుచు
చోళరాజ్యంబుఁ గైకొని యేలుచుండె
రమ్యగుణశాలి యేకభూపాలమౌళి.

కం. మానితగుణ సైబాయియు
ధీనిధియగు నానుబాయి దీపాంబలనన్
శ్రీ సీతా భూరమణుల
పోలువధూమణుల నితడు ముపురవరించెన్

చ. అల తులసాలికామణుల యందుఁ గులంబున కాశ్రయంబునై
చెలువున జారుచర్యలను శీలమునన్ మహనీయకీర్తి ని
శ్చలమతి దీపమాంబ గుణసంపదనింపు వహించియేకభూ
తలపతికిన్ బ్రియంబొదవ ధాత్రిఁ బ్రసిద్ధికినెక్కె నెంతయున్

కం. స్థిరయచలయనఁగ విశ్వం
భర వసుమతి యనఁగ గంధవతియన గరిమన్
ధరణీరమణికి సరియై
పురణించిన దీపమాంబఁ బొగడన్ వశమే.

కం. ఆనరనాయక మణివిన
యానతయగు దీపమాంబయందు గనె యశో
మానితుల ముగురు తనయుల
శ్రీ నిధుల గళావిశేషశేషుల నెలమిన్.

సీ॥ సకల దిగ్రాజన్యసన్నుత చరితుఁడై
ప్రౌఢిఁ గాంచిన శాహరాజ విభుఁడు
భామినీ నూతనపంచబాణాకృతిఁ
బొలుపొందు శరభోజిభూమిరమణుఁ
డభిమాని బూతయయాతియై బహురాజ్య
సంపదఁదగు తులజప్రభుండు
ముమ్మూర్తుల విధాన మూర్ధన్యులై కళా
భోజులై భాస్కరతేజులగుచు

దనమదికి నింపు నింప సంతత విభూతి
న్యాయమార్గంబు దప్పకమేయ మహిమ
చోళరాజ్యంబు పాలించె శుభచరిత్రుఁ
డేక భూపాలఘనుఁడు వివేకధనుఁడు.

కం. ఆతని యనుమతిచే ధర
ణీతలభరమున్ భజించి నృపనయ విద్యా
చాతురి రామవిభుండన
ఖ్యాతిం గనె శాహనృపతి ఘనతరమతియై.

సీ॥ తనసముదగ్ర ప్రతాపాతపమునకు
దినమణి మొదటి మాదిరికె గాఁగ
తన యశోమహిత ముక్తాపరీక్షకు హరి
ణాంక మండలము చిప్పంటు గాఁగ
తనభుజాకరవాల ధారకు శతకోటి
దార్వి గలపవి (కసిధారవిసిలప) త్రంబు గాఁగ

ధాత్రిసేలెఁ బవిత్ర చరిత్రుఁడగుచు
నతుల దేవప్రభుండు శాహప్రభుండు

కం. అతనికిబిమ్మట శుభతర
మతియై రమణీయ కీర్తిసద్గుణతతియై
యతిధృతియై వరకృతియై
క్షితియేలెఁ శరభనృపతి స్థిరతరనియతిన్.

సీ. నీతిదప్పక ధారుణీరాజ్యమేలుచో
సరిలేని శ్రీరామచంద్రుఁడనఁగ
దాడిగా జని శత్రుతతుల నిర్జించుచో
మేటియౌ నమరకిరీటి యనఁగ
తుదిపదాల్ గారఁ నర్థుల కెల్ల నిచ్చుచో
నీడుగాననికల్ప వృక్షమనఁగ
శరణన్న నపరాధ శతము క్షమించుచో
సాటిలేని యజాతశత్రుఁడనఁగ
కృష్ణదేవుఁడు సేవింపఁ గ్రీడ సల్పు
బలునికైవడి దులజభూపాలకుండు
తనుభజింపంగ వెలసె సత్యధనుడు
శరభరాజన్యఘనుఁడు.

కం. ఆరాజు పరోక్షమున న
పారమహామహిమఁ బట్టభద్రుండగుచున్
దారాజ్యమేలె దులజధ
రారమణుడు సకల రాజరాజిభజింపన్.

సీ. స్మృతినివహోదిత శీలసురక్షిత
ధర్మమాధారభూతలముగాఁగ
నిజభుజోద్భవ సమున్నిద్ర ప్రతాపంబు
కనకాలవాలమై గరిమఁ జెంద
రమణీయదాన ధారాప్రవాహంబులు
సతతాభిషేకార్థ జలముగాఁగ
గృతివరవార జేగీయమానగుణాళి
ప్రబల తమంబైన ప్రాకుగాఁగ
గరిమ గాంచినయట్టి సంకల్పలతిక
మించి త్రిభువనముల నాక్రమించియుండ
ధరణివర్ధిల్లు నాచంద్ర తారకముగ
నీశ్వరవిభుండు తుళజమహీవిభుండు.

సీ. కోవిదశ్రేణికిఁ గొంగుబంగారంబు
కవిజనమ్ములపాలి కల్పతరువు
సకలసాంగీతికులకుఁ గామధేనువు
బాంధవావళికిని భాగ్యరాశి
నమ్మినవారికి నట్టింటినిధి భృత్య
పంక్తికిఁ బూర్వతపఃఫలంబు
ఆశ్రితజనముల కరిది చింతామణి
యర్థికులంబున కర్థపేటి

అనుచు వేనోళ్ల భూప్రజ లభినుతింప
పుత్రపౌత్రులతోఁ గూడి భోగభాగ్య
ముల ననుభవించుచును ధాత్రి ముదముఁ జెందు
సరసగుణహారి తులజరాజన్యశౌరి.

సీ॥ సుందరాకృతిరైన సుందరాబాయియు
మాన్యయగు రాజకుమారబాయి
శుభతర చారిత్రసుకుమారబాయియు
బాలయగు మోహన బాయిదేవి
రమణీయశీలయగు రామకుమారాంబ
లలితలక్షణ యగులక్ష్మిబాయి
అనుపమతరభాగ్య యైనరాధాదేవి
సతి యుమాబాయిదా సద్గుణనిధి
పీర లెసమంద్రు యాదవ విభునియిష్ట
మహిషులవితాన దనునతి మహిమ గొల్వ
విబుధజనముల పాలిటి వేల్పనంగ
జగతివర్ధిల్లు తులజరా జన్యవిభుఁడు.

సీ. అల సుందరాబాయి యందుసద్గుణనిధి
జనపాలమణి హరిశ్చంద్రవిభుని
ధర్మైకవసతిరాధాబాయి యందు
నృసింహవిక్రము జయసింహవిభుని

రమణీయచరితయా రాజకుమారాంబ
యందు నేకోజి ధరాధినాథు
వరరూపయగు సుమాబాయియందు గుణాఢ్యు
డైన ప్రతాపసింగావనీంద్రుఁ
గాంచి నాల్గుభుజమ్ముల ఘనతగాంచు
శ్రీమహావిష్ణువైవడిఁ జెలఁగునతఁడు
సేతుపతిగర్వహరణ ప్రసిద్ధకీర్తి
చారుతరమూర్తి తులజరాట్చక్రవర్తి.

కం. ఆరా కొమరులయందును
దారయశో మహిమ వెలయు నాహవవిజయా
ధారుడగు హరిశ్చంద్ర ధ
రారమణుడు సూర్యవంశ రత్నమ్మనఁగన్.

సీ. పాండ్య కేరళరాజ భామినీకచభార
కల్హారములకాంతిఁ గాకుపరచి
కరహాటకురులాటి కర్నాటకామినీ
కుంకుమ రేఖల సుంకమడిగి
ద్రవిడకరూశ విదర్భమదాంగనా
పీటికారుచులకు వెరవుజూపి,
కుంతలనిమధాంధ్ర కాంతాకుచద్వయీ
గోరోచనాచ్ఛవి మారుపఱచి

తనదుతీవ్రప్రతాప ముద్యద్విభూతి
సకలజగముల నెరసి నిశ్చలముగాఁగఁ
సత్యభాషావిజిత హరిశ్చంద్రుఁడగుచు
జగతివర్ధిల్లు శ్రీహరిశ్చంద్రనృపతి.

కం. ఆయన కనుజుఁడు సుజనవి
ధేయుఁడు జనవినుత నామధేయుఁడు శ్రీరా
ధేయుఁడు దానకళారా
ధేయుఁడు జయసింహరాజ ధీరుఁడు వెలయున్

సీ. సరిపోల్పఁగారాదె సురరాజరత్నంబు
హృదయకాఠిన్యంబు వదలెనేని
తులగాదె గోరంత కలశపాథోరాశి
గలఁగకయుండుట కలిగెనేని
సాటిగాదా కొంత చామీకరనగంబు
శివునిచేఁజిక్కక చెలఁగెనేని
పోలడాయినుమంత పుణ్యజనాధీశు
మసిచెనేని
దాన గాంభీర్య ధీరత్వ ధనసమృద్ధి
ననుచు జనములు వేనోళ్ల నభినుతింప
నవనివర్ధిల్లు నెపుడు బ్రహ్మాయువగుచు
రతివరాకృతి జయసింగ రాజనృపతి.

కం. ఈనరపతి కనుజుఁడు వి
ద్యానిధి యేకోజిరాజు ధరఁజెలువొందున్
నానావిధవైభవ స
న్మానితుఁడై దానదేవమణియై గుణియై.

సీ. ఆవిక్రమార్కాదులైన నీతనిసరి
గానేర్తురా పరాక్రమము బల్మి
నాధనాధీశాదులైన నీతనితోడ
జోడౌదురా ధనస్ఫారణకలిమి
నాయంగరాజాదులైన నీతనిసాటి
పూనెదరా దానపూర్తి నెలమి
నా కాళిదాసాదులైన నీతని కెన
యౌదురా కవనమహత్త్వ మెలమి
ననుచు విబుధులు గొనియాడ నలరు నార
భోసలాన్వయ వారిధి పూర్ణచంద్రు
డైనరాజకుమారాంబికాగ్రసుతుఁడు
యేకరాజన్యఘనుఁడు వివేకధనుఁడు.

చ. అనయము నన్నదమ్ములును దాసవహాలీలల గూడియుండఁగా
జనకులు ముద్దుముద్దుగ ప్రసన్నత నెప్పుడు గారవింపఁగా
దనయులు బౌత్రులుం జెలులు దారత గొల్వఁ జిరాయురున్నతుల్
గని ధరవర్ధిలున్ సుఖముగా జిరుసింహనృపాలుఁ డెప్పుడున్.

సీ. సమ్మినవాని నెన్నఁటికి బ్రోచునె కాని
యలసాత్మునైన దూరనుట లేదు
ఏపాటినరునైన పెంపుసేయునె కాని
తప్పించి తగ్గించు తలపులేదు
మొగముముందర ముఖాముఖి నాడ వినుగాని
వెనుక నాడినమాట వినుట లేదు
ఆడినమాట శిలాక్షరాకృతిగాని
తటపటచేసి తప్పుటయు లేదు
భళిర భోసల తుళజభూపాలచంద్రు
భాగ్యరాశి యితండని ప్రస్తుతింప
ధరణివర్ధిల్లు నాచంద్ర తారక ... గ
రాజమాత్రుండె జయసింగరాజవిభుఁడు.

షష్ఠ్యంతములు

సీ.. ఏతాదృశ గుణనిధికిన్
సాతిశయతపః ప్రసన్న శరధిశరధికిన్
జాతదయామిత విధికిన్
ఖ్యాతయశోనిధికి విపుల కరుణాంబుధికిన్

కం. చండతర మండలాగ్ర వి
ఖండితరిపు మండలున కఖండితవిభవా

ఖండలునకుఁ గీర్తి విభా
ఖండిత శశిమండలున కహీంద్రభుజునకున్

కం. పంచ ద్రవిడా వనితల
పంచ జనాధీశ మత్తవారణ పటలీ
పంచానన బిరుదునకు వి
పంచీవాదన కళా ప్రపంచజ్ఞునకున్.

కం. శిక్షిత విపక్షపక్ష క్ష్మా
శక్షోభిత మౌళికిన్ విచక్షణరక్షా
దీక్షాభృత వీక్షోద్ధృత
సాక్షాత్కృత హారికి విమత సామజహరికిన్

కం. శారదనీరదనారద
శారదపారదసమాన శారయశునకున్
వీరానత చారాహిత
వారాహితనతివిలోక పదపద్మునకున్.

కం. అతులప్రతాపవిభవో
న్నతికిన్ రాజాధిరాజ నందితమతికిన్
భృతకవికృత కృతికిన్ గిరి
ధృతికిన్ జయసింహవసుమతీ తలపతికిన్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నారచియింపంబూ
నిన కామశాస్త్రంబునకుఁ బ్రారంభం బెట్టిదనిన:

శ్రీకామదేవస్వరూపము



గీ. వెలయు నఖిలభువనముల కధీశ్వరుఁడైన
కమలజాక్షువలనఁ గమలయందు
సంభవించి బ్రహ్మసర్గంబునకు నధి
ష్ఠాతయయ్యె బంచ సాయకుండు.

సీ. దేవతామానవ స్థావరతిర్యగా
ఖ్యలుగల్గునీ త్రిలోకములయందు
అఖిల మనస్సాక్షియై మనోభవుఁ
డన ముఖ్యరజోగుణమూర్తియగుచు
జీవరాసుల నెల్ల సృజియింపఁ గర్తయై
దంపతులకు నధిదైవమగుచు
అనుపమ మమకారహంకారముల కధి
దేవతయగు రతిదేవిఁగూడి
పువులు చివురులు నునుకైదువులును దాల్చి
మువురు వేల్పులు మానులు మొదలుగాఁగ
జగములు నిజాజ్ఞలోనుండఁ జతురవృత్తి
మహిమమీరంగఁ జెలువొందు మన్మథుండు.

వ. అట్టి మదనదేవాధిష్ఠితంబగు తృతీయపురుషార్థంబు పరలోకసాధనంబగు ధర్మశాస్త్రంబుకన్న నిహలోక సాధకంబగు కామశాస్త్రంబు మతిమంతు లగువారికి మోక్షసాధకంబగునది యెట్లనిన ;— "ధర్మావిరుద్ధో లోకేస్మిఁ

"కామోఽస్మి భరతర్షభ" యను భగవద్వచన ప్రామాణ్యంబున ధర్మార్థంబులననుసరించిన కామంబు మోక్షంబునొసంగు. స్వకాంతామాత్రకృత కామకళావిశేషంబులఁ బుత్రసంతతి గల్గుటంజేసి పరలోక సాధకంబగు గార్హస్థ్యధర్మంబున సౌఖ్యావహంబగుటనిహలోకసాధకంబగు మరియు జ్యోతిష్టోమాదులకు నివియ ఫలంబులగుటను, 'అపుత్రస్య గతిర్నాస్తి' యను వచనంబునకు విషయం బనియును, గాను శాస్త్రంబు గ్రాహ్యంబని కాదె వాత్స్యాయనాది మహామునులు దీనివిధంబు తేటపరచిరి. ఈ శాస్త్రంబున నిత్యంబులగు కామ్యకర్మంబు లాచరించి స్వదారమాత్రంబున విషయానుభవంబు సేయుచు ఫలంబుకోఱకు పరకాంతా సంగమాది నిషిద్ధకర్మంబు లాచరింపక యీశ్వరార్పిత సర్వ కర్మకారియై మనఃప్రసన్నత గలుగుటంజేసి ధర్మావిరోధ కామశాస్త్రంబు మోక్షంబునకు సాధకంబగునని కాదె మనుప్రభృతి స్మృతులయందు గృహస్థాశ్రమంబు హెచ్చని వర్ణింపబడియె నదియునుంగాక —

కం. మానిత మార్కండేయ పు
రాణాదులయందువిహిత మగుదుష్టసురా
పానాదుల వలెఁ బాప వి
ధానముగలదే రతికిఁ దలపోయంగఁ.


రతిస్వరూపము

కం. కావున నిస్సారంబగు
నీవిశ్వమునందు సార మెంచగ యువతీ
భావానుకూల రతిమొకఁ
డై వెలయు పరాత్మపర చిదానందములన్.

కం. ధారుణి సర్వేంద్రియసుఖ
మారయ నానందరూప మదిబాహ్యాంత
స్సారసురతములఁ గల్గున
పారపర బ్రహ్మసౌఖ్య పదమునమిగులన్.

ఉ. జాతియు లక్షణంబు కళ
సత్వము భావము దేశముల్ మనః
ప్రీతియు భోగవైఖరుల
భేద మెఱుంగక వారిజాక్షులన్
బ్రీతులఁ జేయ లేమిసుఖ
వృద్ధినిగాంతురె పాకక్రియన్
గోతికి నారికేళముల
ఘుక్రియనబ్బునఁ గార్యమున్నదే?

కం. ఆరయసంభోగ విధా
ప్రారంభము రతియనంగఁ బరగు దదీయా
ధారమగు రసము దా శృం
గారంబన వినుతికెక్కుఁ గౌతుకమమరన్.

కం. ధారుణి శృంగారమునకుఁ
గారణమరయంగ నాయికానాయకు లా
మేరయలంకారములం
దారూఢిగఁ బలుకఁబడియెనభిమతఁ గతులన్

సీ॥ దివ్యనాయకులన దివ్యనాయకులన
నుభయనాయకులన నొప్పుమొదల
నలకూబర జయంత నలినబాణాదులు
దివ్యులర్జున బలదేవముఖ్యు
లరయదివ్యాదివ్యు లగుదురు విక్రమా
ర్కాదులు దివ్యనాయకులు దలప
నీత్రివిధంబుల నెనయునాయకులకు
నాల్గుజాతులు ప్రధానంబు లవియు
భద్రకూచిమార పాంచాలదత్తుల
నాఁగనొప్పు దేవనాథుఁడాది
భద్రజాతి మాణిభద్రాదు లలకూచి
మారజాతి యగుచు సారుగంద్రు

గీ. పంచబాణముఖులు పాంచాలజాతియా
చంద్రముఖులు దత్తజాతివారు
నింక నుభయులందు నెఱిగింతుబలభద్ర
ముఖులుభద్రజాతి ముఖ్యు లరయ.

గీ. కూచిమారజాతి గొమరొందు భీముండు
రఘుకులేంద్రుఁడైన రామవిభుఁడు
పార్థయశుఁడొకండె పాంచాలపురుషుఁడు
తపనతనయుఁడాది దత్తజాతి.

గీ. ఇపుడుపలికినట్టి యీపురుషులకెల్ల
లక్షణములు గనసలక్షితములు
నైనమనుజులందు నభిహితలక్షణం
బుల నెఱుంగవలయు ముదముతోడ.

సీ. అతిబలసంపన్నుఁ డభిమాని పృథుకాయుఁ
డరుణనేత్రుఁడు క్రోధి యతుల తేజుఁ
డతివిశాలంబగు నాస్యంబు వక్షంబు
గలవాఁడు వక్రోక్తి బలుకువాఁడు
నార్ద్రదేహుఁడు నీతిశాలి గంభీరుండు
బవిరి గడ్డమువాడు బల్లిదుండు
సాహసాంకుఁడు దాత సత్యవాక్యరతుండు
మేరుధీరుఁడు రాగమేదురుండు
వళులుగలవాఁడు పొడవగు పొందుమేన
రోమములు చాల గలవాఁడు రూఢిఁ జెందు
భద్రపురుషుండనంగ విభ్రమముతోడ
విక్రమార్కుఁడు మొదలగు వీరవరులు.

సీ. సమబలుఁడతి ఖర్వుఁడమలనేత్రుఁడు కామి
ద్యూతపరుండు నిమ్నోదరుండు
అతి నీలవర్ణుండు మతిశాలి తంత్రజ్ఞుఁ
డధికమత్సరి మూర్ఖుఁ డల్పరతుఁడు
మర్యాదలేమి సమ్మతముగానియతండు
. . . . . . . . . .

నాస్తికుండు కోపి ప్రస్తుతవాక్యుండు
కూచిమారుఁడనఁగ గొమరుఁ జెందు.

సీ. అతికరుణాశాలి యతిధర్మనిష్ఠుండు
ప్రియవాది మితభాషి భీరహితుఁడు
నిండుచందురు నవ్వు నెమ్మోముగలవాఁడు
పెడఁదకన్నులవాఁడు వినుతయశుఁడు
ఆజానుబాహుండు రాజలక్షణశాలి
మత్తమాతంగ సమానయాయి
నిమ్మవండు. విశాల నెమ్మనుగలవాఁడు
. . . . . . యయోండు

గలుగువాడు మేనుచులకన గలవాడు స
త్కర్మరతుడు సత్యతత్పరుండు
విక్రమించునెడను వీరాధివీరుండు
. . . . . . . పూజితుండు.

గీ. దేవతా గురుపూజలఁ దేలువాఁడు
ఏకపత్నీవ్రతుండు వివేకశాలి
దానమునునుబ్బు విద్యయుఁ దనరువాడు
పురుషవర్యుఁడు పాంచాల పురుషుఁడగును.

కం. నలులాదిగఁ బాంచాలురు
గలరందరు శాశవంశ కవితులుమరియుఁ
గలరందురు విప్రులయెడ
లలితంబుగ రాజయోగలక్షణము మరుఁ.

సీ. అలసుడు మత్సరి యతిశయ ధృతిమంతు
డల్పబలుండు మిథ్యాగుణుండు
అతిదంభయుతుఁడు విహారశీలుఁడు కామి
కుటిలచిత్తుఁడు రక్తకుంతలుండు
అతికృశదేహుండు వితతాధరాంగుండు
కూబిగడ్డమువాఁడు కుత్సితుండు
చెక్కులబొమ్మువెన్నునఁ జేతుల రోమముల్
మొలవనివాఁడు సమున్నతుండు

మరపుగలవాఁడు చింతల మలయువాఁడు
కర్కశాంగుండు దుర్నీతిగల్గువాఁడు
కృపణచిత్తుండు మందుండు విపులకేళి
దత్తుఁడనిపల్కఁబడియె సమ్మతముగాఁగ.

గీ. ఇంక స్త్రీలకు జాతుల నేర్పరింతుఁ
బద్మినియనంగఁ జిత్తినీ భామయనగ
శంఖిని యనంగ హస్తినీ సంజ్ఞయనగ
వరుస ద్రవ్యాదిభేదము ల్గరిమ జెందు.

గీ. దివ్యకాంతలలో శచీదేవి మొదలు
భామినులు పద్మిను లనంగఁబల్కఁబడిరి.
చిత్తినులు మేనకాదులై చెల్వుగాంతు
రవల శంఖిని తారయై యతిశయిల్లు.

కం. వినుము తిలోత్తమ హస్తిని
యనఁగాఁ జెలువొందునింక నతినిపుణముగాఁ
కననగు దివ్యాదివ్యాం
గనలందును ఏటి విధము క్రమ మెఱుఁగంగన్

గీ. పద్మినీజాతి రుక్మిణీభామ దలఁపఁ
జిత్తినియనంగ ద్రౌపది చెలఁగుచుండు
శంఖినీజాతిభామిని సత్యభామ
రాధికాదేవి హస్తినీరమణి యయ్యె.


హరిణజాతిపురుషుడు


పద్మినిజాతిస్త్రీరూపము

వ. ఇంక నాదివ్యలైన పద్మినీ, చిత్తినీ, శంఖినీ, హస్తినీ, నామంబులుగల స్త్రీల లక్షణంబు లెఱింగింతు నందులో పద్మినీ లక్షణం బెట్టిదనిన.

సీ. పొందుగల్గిన మేను పున్నమచందురు
గేరు మోమును నీలకేశసమితి
అర్ధచంద్రునిబోలు నలికభాగము నల్ల
కల్వలనిరసించు కన్నుదోయి
యొండొండు గలియక యుండు కనుబొమ్మలు
నిద్దంపు నునుజెక్కుటద్దములును
నువ్వుఁబువ్వు రీతిని నొనరైననాసిక
పచ్చికొంబగడంబు వంటిమోవి
ధవళముక్తామణుల గేరు దంతపంక్తి
రేఖలమరిన శంఖంబురీతిగళము
నిక్కు శ్రీకారములఠీవి కెక్కుచెవులు
తమ్మితూండ్లనేలు కేల్దండలమరి.

సీ. అరుణమ్ములై మృదువైనహస్తమ్ములు
నక్షత్రములఁ గేరు నఖరపంక్తి
యున్నతంబై చాల నొండొంటి నొరయుచు
బలువయి కఠినమై బలుపుగల్గి

సమమయియెడలేక చక్కనివారేదు
ఫలముల సరివచ్చు చెలువుగలిగి
చనుదోయి నునుచీమచాలేరు నూగారు
పొన్నమొగ్గలఁబోలు చన్నుమొనలు
వ్రేఁడిగేదంగిరేకుల పాటినునుపు
గలిగి రోమాళిలేక నిశ్చలములైన
చిరుతదోర్మూలములు నొక్క చేతనణఁగు
నడుము లేఁబొన్నపూనంటి నాభిగలిగి.

సీ. నిండారునిసుక తిన్నెలఁబోలు పిరుదులు
విరుగండ్లఁబోలిన చిరుతగండ్లు
అద్దమువలె నున్ననైయున్న జఘనంబు
వళులొప్ప నరచేతివంటిబోటు?
తామరమొగ్గ పిధమైన మరువిల్లు
నబ్జగంధముఁగల్గు నచటిరసము
నునుబంగరనఁటుల నెనయు పెందొడలును
పూబంతి కాంతిని బోలుజాలు
లంపపొదియులు చిరుతొడ లబ్జములను
గేరుపదములు రాయంచ గేరునడుపు
మృదుశిరీష సుమంబుల నేలుమేను
గలుగుపూ(తిరు)బోఁడి పద్మినీ కాంతయయ్యె.

సీ॥ దేవతాభక్తియు దీనుల యెడ దయ
నెరసిగ్గు పలుకుల నేర్పుగలిగి
పలుకాడునంతనే పొలయుల్క రూరువు
కలహంస లులికెడు నెలుగుగలిగి
తెల్లనిపూవులు తెల్లనివస్త్రముల్
సవరించు కొద్దిభోజనముగలిగి
కుందనమ్మువితాన నందమౌ మైచాయ
నల్లగల్వల నవ్వుజాలుచాయ
గలిగి పొడవునుబొట్టియుఁ గాక వ్రతము
లాచరింపుచు సాధ్వియై యధిపునందుఁ
బ్రేమగల్గిన యెలనాఁగ నేమమమరు
పద్మినీకాంతయన నొప్పుఁ బ్రస్తుతింప.

గీ. రాత్రినాలవజామున రతి నొనర్చు
బద్మినియటందు రతికిఁబట్టభ[illegible]యుండె
కరఁగుచుండియయ్యు నలరవికరములంటి
వికసనమునందు దామర విధముదోఁప.

కం. ఈపద్మిని పాంచాలునిఁ
దాపరిణయమగునుగాని తలపోయంగా
నేపట్టున నయినన్ గన
నేపురుషుల వలచియుండ దీలోకమునన్

కం. ఋతుమతియై యుండ మఘ
(వ్రతములగు పుష్యమి గ్రమ్మి పరిమళముగనున్
సతిమేన్ జెలువరించినచో
బ్రతియౌను సహస్రపత్రవాసననింతన్

వ. ఇంక చిత్రిణీజాతి లక్షణంబు చెప్పెద నవధరింపుము.

సీ. పలుచని దేహంబు పటువైన నెమ్మేను
చపలదృక్కులు శిల్పచాతుర్యమును
కొదమతుమ్మెదగుంపు గదలించు నెరికురుల్
సొంపైన సంపెంగ బోలుముక్కు
బలిసిన కుచములు భారంపు బిరుదులు
నతికృశమైన మధ్యంబు ...
మిక్కిలి లావును కిక్కిలిసన్నంబు
గాని నెమ్మేనును కుట్టుతీపు
మొల్లమొగ్గలట్లు పొసగైన దంతముల్
చిగురుబోణినట్లు తోచు మోవి
పాటగోష్ఠి దేలు సొంపైన కంఠంబు
సన్నమైన కాలు జంఘలు మరి.

సీ. నెమలికుత్తుక బోలు నీలు కంఠధ్వని
సంగీతనాంతము బాలుగ్రోము


వృషభపురుషుడు
చిత్రిణీనాయిక తాన్యాసనము

పొడవగు దేహంబు కదుస్థూలమును గాక
మదపుటేనుఁగు గతి మందగతియు
పలుచని జఘనంబు పైనిట్టము గాక
విరళమౌ రోమముల్ వెళుపుగల్గి
లోపల నెడగల్గి లోఁతగు మదనిల్లు
నతిమృదువై యూర్ధ్వమై చెలంగు
మరునియుదకంబు తేనియ యొఱపు వెగటు
వెలయుఁ జిత్రాంబరంబుల ప్రేమ గల్గి
మొదటిజామునఁ గలయుచు మోదమందు
చిత్రిణీకాంత యెంతయుఁ జిత్రముగను.

కం. తనమనసునీయ దొక్కరి
మనసపలిల్రగ్రహించు మమతయధికమౌ
తనయునతి వేగమున ముద
మొనరగ రతి భద్రజాతి పురుషునివలనన్.

వ. ఇటుపైన శంఖినీజాతి లక్షణముఁ జెప్పెదము.

సీ. శిరమును బాహువుల్ నెరయదీర్ఘమ్ములై
కృశములై యుండు నారీతికుచము
లల్పములై యుండు నటువలెగాఁకున్న
లంబమానములు నితంబయుగము

నాసిక ఫాలములు దీర్ఘములు దట్టమ్ములై
తనువును శిరమును దగుకచములు
లోవంపుదేహము భావింప స్థూలంబు నై
కాగుచుండు నేయవసరమున
ఘుర్ఘరస్వరంబు కుత్తుకనడకయు
భూమియవర వేగముగంజరించు
కుటిలమైనచూపు క్రూరమైన మనంబు
కొండెములనె పల్కు చుండు నెపుడు.

సంభోగమునఁబ్రీతిచాలఁ గల్గినయది
నెలవంకగుంపులు నిండఁగోరు
కోరికల్ మిక్కిలికోరు నెట్టి నిపూవు
లెట్టినివస్త్రము లిచ్ఛయించు
పచ్చవర్ణంబొండె హెచ్చుధూసరకాంతి
యొండెకల్గినది రెండొండెప్రకృతి
దయలేనియది మట్టి తలఁపభోజనము ద్ర
వము లేకుండు దర్పకునియిల్లు
అచటిరసమును కాఠోరమయ్యు నెగటు
గంధమునుగల్గి యుండుఁదాఁ గరగెనేని.
వేగమే ప్రీతిఁ జెందు నివ్విధముగలది
శంఖినీకాంత కామశాస్త్రంబునందు.

కం. రాతిరి యామాఁడవజామున
ప్రీతివహింపఁదలంచుఁ బ్రియతమునిపయిన్
బతతి శంకవహించుం
జేతోగతిఁగూర్చిమారుఁ జేరి రమించున్.

వ. ఇంక హస్తినీజాతి లక్షణముఁ జెప్పెద.

సీ. మిక్కిలిస్థూలంబు మేను పొట్టియుదల
వెంట్రుక లెఱ్ఱనై వెలయుగళము
కుదిసి లావై యుండు క్రూర నిర్దయురాలు
పదము లంగుళములు వక్రములగు
బిరుసుమే నతిమంద మరయ యానము నెఱ్ఱ
నైనవర్ణము గొప్పయైన మోవి
ఏనుఁగుమదమున కెనయైన రతివారి
మేనిచెమ్మట నవ్విధానమరు
తరుచు నల్లని రుచి మేనఁ దనరుఁ జాల
భోజనముసేయు గాద్గద్యమును వహించు
కంఠనాదంబు రతియందు కష్టసాధ్య
హస్తినీకాంత నలువుల నానసేయు.

కం. అద్దమురేయిని రతిచే
నొద్దికరమియించు నెండియుం బ్రియుమమరన్

ముద్దియ మధ్యాహ్నంబున
ముద్దుగనగు భద్రజాతి పురుషునివలనన్.

వ. ఇవ్విధంబున—

గీ. నాల్గువిధములైన నాయికా నాయకు
లందు గొన్నిరైన లక్షణములు
గలుగునని తెలిసి కాంతుఁ దత్త్రజాతి
నిర్ణయింపవలయు నేర్పుమీఱ.

వ. మఱియు నాల్గువిధమ్ములైన కాంత లొక్కొక్కరు ప్రత్యేకంబు దేవసత్వయు, గంధర్వసత్వయు, యక్షసత్వయు, మనుష్యసత్వయు, పిశాచసత్వయు, నాగసత్వయు, కాకసత్వయు, ఖరసత్వయునన నెన్మిదివిధాలు గల్గియుందురు.

గీ. కడుప్రసన్నముఖము కమ్మనిమైతావి
మంచిపలుకు జనుల మంచితనము
చెలువు ముదము కలిమిఁ శీలంబు గల్గిన
యతివ దేవసత్వ యనగనొప్పు.

గీ. శ్రీకరంబగు నవయవశ్రేణిగల్గి
గంధమాల్యాభిరుచియును గానమహిమ
చారువేషంబు దగు విలాసములుగల్గి
కాంతయైనది గాంధర్వ సత్వయయ్యె.

గీ. మహిత భోగవాంఛ మద్యమాంసంబుల
నాసలజ్జలేదు రోసమధిక
మింపుబటువు చనులు చంపకములచాయ
గలిగి యక్షసత్వ చెలువుమీఱు.

గీ. అతిథిగురు దేవతాబంధులందుఁ బ్రీతి
మంచికోరికఁ దలఁచు నిర్మలముమనను
వ్రతము లొనరించి కృశియించు వామనయన
ధారుణి మనుష్యసత్వమై తనరుచుండు.

గీ. పొట్టిమలినంబు నలుపును సొట్టమోము
దుష్టచేష్టలు తేటిమేన్ దుష్టచరిత
అధికమయ్యును కుత్సితమైన భక్తి
శక్తిగల కామిని పిశాచసత్వయగును.

గీ. ఆవులించుఁజాల నేవేళ నిదురించు
గుటిలశీలత బుస కొట్టుచుండు
అధికకోపియగుట వ్యాకులచిత్తమై
సొరుగాంచు నాగసత్వయనఁగ

కం. ఎక్కుడు త్వరచేఁ బనులఁ
జక్కఁగఁ జేయుదు భ్రమించు నరిమెల్లకనుల్
మిక్కుటమాఁకలి యెప్పుడు
నక్కామిని కాకసత్వయన నొప్పదొకో

కం. జలములనాడదు వ్రాయదు
కలపమ్ముల నెపుడు విప్రియమె మాటాడున్
తలఁపు స్వభావము దుష్టము
నలచెల్లి ఖరసత్వయునగ నమరున్ గృతులన్.

కం. ఈమెనిమిది భేదంబులు
నాయామెడ బద్మినీముఖాంగనలందున్
దాయోజింపగ వలయును
బ్రాయఁగలేన్ గ్రంథవిస్తరంబగుటనిటన్.

వ. ఇవ్విధంబున ముప్పదిరెండుభేదంబులుగల కాంతలు ప్రత్యేకంబుగా వాతప్రకృతియు, పైత్యప్రకృతియు, శ్లేష్మప్రకృతియు, నవప్రకృతి భేదంబులుగల వారలగుదురు తత్ప్రకృతి లక్షణం బెట్టిదనిన.—

చ. జయజయసింగభూరమణ చంద్రమచంద్ర మనోజ్ఞకీర్తికా
శయ శయఖడ్గకృత్తరిపు జాలక జాలకసన్మణిగృహా
దయ దయమానవీక్షణ సుధారసరక్షిత సాధుగేయ స
న్నయనయనాభిరామనృప నందన నందనరాజవైభవా!

చౌపద. భోసలవంశాంభోనిధి చంద్రా!
భాసురతేజోపాస్తదినేంద్రా
శ్రీసముదాత్తాశేష విశేషా!
వాసవభోగావర్ణిత వేషా.


అశ్వజాతిపురుషుడు


హస్తినీజాతినాయిక

మాలిని. సరసవిబుధగేయా సత్యభాషావిధేయా
నరవరమణిపూజ్యా నవ్యయోగాంత రాజ్యా
సురుచిరతరమూర్తీ సూరిసంస్తుత్యకీర్తీ
దరహసన విలాసా దాసలక్ష్మివిలాసా.

గద్య. ఇది శ్రీ గురుచరణారవింద మిళిందాయమాన నెల్లూరి వీరరాఘవా మాత్యతనూభవ సూరమాంబా గర్భశుక్తి ముక్తాఫల సంస్కృతాంధ్ర సాహిత్యసామ్రాజ్యసార్వభౌమ శివరామ నామ ప్రణీతంబైన కామకళానిధియను కామశాస్త్రంబునందు ప్రథమాశ్వాసము.

# కామకళానిధి

## ద్వితీయాశ్వాసము

కం. శ్రీరామచంద్ర పదప
ద్మారాధన ముదితహృదయ యఖిలార్థిజనా
ధార మహనీయకవితా
సారా జయసింగధీర సద్గుణహారా.

వ. అవధరింపుము నాయికా నాయక రత్నంబు
బ్రకృతిభేదం బెఱింగించెదను. అందు శ్లేష్మప్రకృతి లక్
బెట్టిదనిన:

సీ. చల్లనిచామనచాయ శరీరంబు
తమ్మిరేకులసౌరు దాల్చుకనులు
నున్ననినఖములు సన్ననిదంతముల్
పొలయులు మిక్కిలి గలిగియుండు
బ్రియతముకై జాలఁ బ్రేమగల్గి రమించు
మరునిల్లు నతిశీతమాంసలమగు
చెలువుగల్గినయది శ్లేష్మప్రకృతియగు
కఫవేళయందు సంగతిమెఱింగి

కూడి క్రీడింపవలయు నికోమలాంగి
సులభముగ సాధ్యయగుఁగాన సుదతులందు
నుత్తమయుటంచుఁ బల్కుదు రుర్వియందు
గరిమఁ గామకళావిదు ల్గురు తెఱింగి.

వ. పైత్యప్రకృతి లక్షణ మెట్లనిన:

సీ. గౌరవర్ణము మేనుఁ గనుఁగవ కొనలును
అరచేతు లరకాళ్లు నరుణము లగు
గోరులు దంతముల్ గొంచెము రక్తముల్
కుచములు పిఱుఁదులు గొప్పలగుచు
బలిసియుండును మేనఁగల్గిన చెమ్మట
వెగటువాసనగల్గి వెలసియుండు
మమత మిక్కిలి గాన మరునిల్ సుఖోష్ణమై
చేయుసోఁకినయంతఁ జెమ్మగిల్లుఁ
జాలఁగానిక్కిఁ దాళదు చంచలించు
క్షణము కోపము ముదమును క్షణమెయుండు
నంగనలయందు మధ్యమయనఁగ నొప్పు
వసుధఁ బైత్య ప్రకృతియగు వామనయన.

వ. వాత ప్రకృతిలక్షణ మెట్లనిన:

సీ. అతినీలవర్ణమునైన ధూసరవర్ణ
మైనఁగల్గిన మేను నవయుతమ్ము

కర్ణముల్ ముఖమును గళమును పాదపులు
కోమల మంగంబు కుచయుగంబు
పిఱుఁదులు గొప్పలు విరుదలఫలక వి
స్తార మైయుండు గంభీరనాభి
గొప్పచెవులును నుదరంబు గొంచె మగును
పొందు గల్గిన భుజములు భోజనంబు
నిదుర మిక్కిలి కోపంబు నిండగలిగి
మనను చలనంబుగల్గిన మగువబడబ.

గీ. పాణిపాదంబు లెఱ్ఱని పద్మమటుల
మరునియిల్లు నవాంగుళ పరిమితంబు
తేనెవాసన రతివారి తెలియఁబడవు
గా ద్రవించును బడబాఖ్య కాంతకరయు.

సీ. కంఠంబు చెక్కులు కర్ణంబు నాసిక
తోరంబులై యుండు తొట్రుపెదవి
పచ్చనికన్నులు బలుగట్టికణుపులు
గల్గిన వేళ్లు వక్రమ్ము లయ్యు
కురుచలై దళముతో కురులును స్థూలముల్
కాళ్లు చేతులును తీక్ష్ణములు దంత
పంక్తులు మైచాయ బహువిధంబులు చన్ను
గవతోర మధిక రూక్షస్వరంబు

కలిగి కడుమట్టు రూపమై వెలయునడక
దుష్టము దలంచు బాసలుఁదోడ్డభోజ
నంబు కలయది కరిణియై ......
........ . . . నయము జెందు

గీ. చాల నిర్దయురాలు దుస్సాధ్య పలికి
మరునియిలు ద్వాదశాంగుళీ పరిమితంబు
మదనతోయంబు నేనుంగు మదపుఁగంపు
వెలయుకామిని కరిణియై వినుతిగాంచు.

వ. ఇవ్విధంబున మొదలు గామినులు నాల్గువిధంబులు గలవారు. ప్రత్యేకం బొక్కరొక్కరు డెబ్బదిరెండు భేదంబులైరి. కావున నీజాతులను, సత్వభేదంబులును సావధానంబుగ నిపుణంబుగా బుద్ధిమంతు లెరుంగవలయు మొదట పద్మినీజాతి కాంత దేవసత్వయై శ్లేష్మప్రకృతియై హరిణీజాతియై యుండెనేని శుద్ధపద్మినీజాతి యనందగును. అటుగాక ఖరసత్వయు, పిశాచ సత్వయు వాతప్రకృతియు కరిణీజాతియు నై యుండిన గురుతెఱుం గుట దుర్లభంబు అట్లగుటంగాదె పిశాచసత్వయు వాతప్రకృతియు నై కరణీప్రమాణంబుగల పద్మినీజాతిస్త్రీ మాతంగజాతి యందు గలదని వాత్స్యాయనముని పల్కురించె. తక్కిన చిత్తినీ, శంఖినీ, హస్తినీ జాతులులు నీక్రమంబున నెరుంగ వలయు చిత్తినికి శుద్ధజాతిలక్షణంబు మనుష్యసత్వంబును

శైత్యప్రకృతియు హారిణీప్రమాణంబు గల్గియుండు, హస్తినీ శుద్ధజాతిలక్షణంబు, ఖరసత్వయును వాతప్రకృతియు కరిణీప్ర మాణంబును గల్గియుండు. తక్కిన సంకీర్ణ జాతులందు ముం దుగా ప్రమాణంబు లెక్కించి వాత పైత్యశ్లేష్మ ప్రకృతులు కని పెట్టి సత్వలక్షణంబు లేర్పరిచిన పిమ్మట నీజాతియందు సంకీర్ణ జాతియని తెలియనగు మరియును,

గీ. ఇంక సామాన్యధర్మంబు లేర్పరింతు
నీ సరోజాక్షులకుఁ బ్రాయ మెంచిచూడ
నాల్గువిధములుగా నుండు నైపుణముగ
గాంచి తత్కాలములఁ బ్రీతి నించవలయు

సీ. పదియాఱువర్షముల్ పరగినసతిబాల
ముప్పదివర్షముల్ మొనయఁగాంత
తరుణి నాఁబరగు నంతట నేబదైదువ
త్సరములుగల చాలి యరయఁబ్రౌఢ
యాటుమీఁద వృద్ధనా నలరు నీవిధముల
వారిలక్షణములు వేఱు, వేఱు
పువ్వులు గంధమును దాంబూలము మొదలైన
సొగసులు చీకటి సురతకేళి

బాల తేమరును భూషణవస్త్రములును
ప్రేమ మమరినఁ దరుణి సంప్రీతిఁ జెందుఁ
[illegible]ప్రకాశంబునను బ్రౌఢ కాంత ప్రేమ
చేత రుచియించు వెలుఁగుసఁ [illegible]లందు.

**కం.** ఆలాపంబుల మిక్కిలి
లాలించుచు ధనము లిచ్చి రమియింపఁదగుఁ గే
కేళిఁ వృద్ధాంగన నది
బాలభరమసహ్యాకారి సరసుల కరయన్.

**కం.** చూళీదత్తుని మతమున
బాలయనన్ గర్భయుక్తిఁ బడయని యతివా
నాలిలఁ బదాఱేండ్లకు
నాలతుణమంచుఁ బల్కెఁ గ్రమ మమరంగన్.

**సీ.** యౌవనంబు ప్రసూతి యందాక నని కొంద
ఱవతలఁ గొలంట నరిదియంద్రు
మా మత మెటులన్న నుందలించెద విను
మేమేర నైనను నింతిమనము
పురుషునిమన మేకముగఁ బ్రేమ గల్గిన
యానందకాలంబు లైనఁ జాలు
సత్యంబుఁ బ్రీతియు జాతియుఁ గన్గొని
వరుసఁ జాతురిఁ గూడ వలయుననుట

నందికేశుని మతమైన నాయికలకు
వయసు పరిమాణ మెంచక పలుకఁబడియె
స్త్రీపురుషు లందునెవఁడైన జెలగ మొదటి
కూటమే బాల్యమంచును గొమరు మిగులు.

గీ. మేను పొడవయి కృశమయి మెరసెనేని
కుచియు దోర్మూలములలోఁతు సొలసెనేని
మిగుల మగవారితోఁగూడ మెలగెనేని
సుశువుగఁ గరంచవచ్చును జెలియునంద్రు.

గీ. మేను లావును బొట్టియు మెరపువన్నె
గట్టివై మిట్టలై యుండు కఠములును
గలుగు చెలిఁ శక్యపడదు కరంగఁ జేయు
నింతటంతట నిశ్చయ మిది తలంప.

సీ. వయసంబు నడచి తా బడలిన కోమలి
నాట్య మాడినయట్టి నలినగంధి
యభినవజ్వరముల నలసిన పువుఁబోఁడి
యార్త్తుల్లుగర్భిణి యైన సుగుణ
ప్రసవమై నెలనాళ్ల నిసువుల జలజాక్షి
బహుమాసముల నెడ బాసిన చెలి
యారయ ఋతుస్నాన మాచరించిన లేమ
మద్యంబు ద్రావిన మంజువాణి

తోఁ త్త నవసంగమమునుఁ జేయు తోయజాక్షి
యొక్క వాసర మువవాస మున్న తరుణి
యరయ నభ్యంజనము జేసినట్టి కాంత
కరఁగు నతివేగసురతంబు నందుఁ దలఁప.

గీ. ఇఁక ప్రమోదవిధంబుల నేర్పరింతు
నెట్టులన నాల్గువిధములై నెసఁగునవియు
దంపతుల కితరేతరత్వ ప్రయుక్త
మైన యనురాగమే ప్రీతి యనఁగఁ దనరు.

వ. అదియు నైసర్గికప్రీతియు వైషయికప్రీతియు నను
నామంబులం జెలంగును. తల్లక్షణంబు లెట్టివనిన.

గీ. దంపతుల కొకరొకరికిఁ దానె పొడమి
చిన్ననాఁటనె యుండియు వృద్ధిఁ జెంది
యభ్యసింప రానె యనేక మైన
ప్రీతి నైసర్గిక మటంచు ఖ్యాతమయ్యె.

గీ. పువులు సొమ్ములు గంధంబు భోజనంబు
మొదలుగా గలవస్తువు లొసఁగఁగలుగు
ప్రీతి దా వైషయికియని పేరువడియె
నమ యనెడి ప్రీతి యివిరెండు సమములైన.

గీ. ఆటపాటల మెచ్చుట వేఁటలందు
దేవతోత్సవములయందు భావ మెత్తఁగి

ల్లాలనము సేయఁదగుఁ బ్రీతిలక్షణజ్ఞు
లరసి యభ్యాసికియటంద్రు సరసమతిని.

వ. ఇక విరక్తిలక్షణమును జెప్పెదను.

కం. కనుఁగొనదు పక్కి నుత్తర
మును నీయదు దూరమైన మోదము నందున్
మనసిజ కేళిని నొచ్చును
దనరకళయ్యుపయినుఅక తా నిదురించున్.

వ. ఈవిరక్తి హేతువు లెఱింగించెద:

సీ. అతిలోభమున భోగ మనుభవింపక యున్న
నేరముల్సేసిన శూరుఁడైన
మఱియొక్క మగువపై మమత మిక్కిలియైనఁ
గన్నున నేవేళఁ గమముచున్న
తనకు సమ్మతముగాఁ దనియుఁ గూడకయున్న
ముట్టుమానిన జాల ముసలియైన
గలియుచో మిక్కిలి కఠినంబు నేసిన
నిందలు మోపిన బందుఁడైన
నాదరింపకయుండిన నత్త మామ
గారిలోఁగూడి మంసీక కఠినుఁడైనఁ
బాయఁగూడను దొడుగను ముదువఁ గుడువ
వారకాంత విరక్తిఁదాఁ దోఁచునంద్రు.

సీ. పొరుగింటికి దరుచు పోవనిచ్చినయేని
దడవు పుట్టినయింటఁ దడసెనేని
చెడుగాడువారితోఁ జేరఁగల్గిన బహు
దినములు పతి నెడబాసి యున్న
నీసున మాట్లాడ కయున్నఁ బలుమారు
పరపురుషులతోడ బలుకుచున్న
నెందుకుఁ గొఱగాక హీనుఁడై వికృతియై
ముసలితనమ్మునఁ బురుషుఁ డున్న
తానె యింటికిఁ బెద్దయై తనకు నొకరు
బుద్ధిసెప్పెడి వారలు పొసఁగకున్నఁ
బుట్టినిలుభాగ్యమునమంట బురుషుడెంత
పేదయై యున్నఁ జెలి నయు మేదివెడదె

కం. తొలుదొల్తఁ గలయు నప్పుడు
జెలువుఁడు వేగంబె కరఁగు చెలువకు రెండో
కలయికయందునఁ గరఁగును
జెలువమ్మగ మనసుశాస్త్ర సిద్ధము గాఁగన్.

కం. చెలికిఁ ద్విగుణితభోజన
మలబుద్ధి చతుర్గుణంబు నగు షడ్గుణమై
వెలయుఁ సాహసము చం
చలకామం బష్టగుణము నరుకన్న భువిన్.

వ. ఇఁక దేశధర్మంబు లెఱింగించెద:

కం. చిత్రాలంకారములు ప
విత్రాచారంబు మదనవిద్యారతియున్
జిత్రగతిఁ జెందిన ఖరద
కృత్రిమములు గానదు మధ్యసీమాంగన దాన్.

గీ. బాహ్యసంభోగమునఁ బ్రీతిఁ బడయుఁ దడవు
గారవించిన మోదంబు ఖరనఖాది
తాడనంబుల హర్షించు దయగలయది
యరయు నాభీర దేశపద్మాయతాక్షి.

గీ. చాల నాలింగనమ్ముల సంతసించు
నవ్యసుకుమారతనువు సౌందర్యవతియు
నై రదక్షతకరఘాత మంది కరఁగు
మేటిరతివేళ నటియించు లాటకాంత

గీ. చాల మృదుదేహమును దురాచారనిరతి
గల్గియు మనోరమాంగులై ఘనతరముగ
నార్తిఁ జెందియుఁ గ్రీడింతు రతిదయావి
హీన లాంధ్ర కర్ణాట దేశేందుముఖులు.

మరునిగృహమున నేవేళ దురదగల్గి
తడవున గరంగును బ్రచండదంతఘాత

ములఁ జహించిరతమ్మున ముదముఁ జెందుఁ
జతుర కోసలదేశీయసతి తలంప.

వ. ఆడుమఱియాళింపు స్త్రీలకును నిదియే లక్షణము.

గీ. చిరునగవు చక్కఁదనము సంక్షేప వచన
రచనచపలత్వము మఱిక నిర్లజ్జకళల
నేర్పు గాఢానురాగంబు నిచ్చసొగసు
గల్గువారు మహారాష్ట్ర కాంతలరయ.

గీ. పువులవంటిమేను వివిధములౌ క్రూర
చేష్టల ప్రియమమరునఁ జిత్తజన్మ
కేళిఁగాంచె వాస చాల బాహ్యరతంబు
గలుగుచెలులు వంగగాఢభవలు.

గీ. ప్రేమ మిక్కిలి గలయది విగతలజ్జ
యుపరిరతిగోరు నెలవంక లంటఁగోరు
మదను వేఁడిమి నేవేళ మగ్నయౌను
దలఁప నౌనంగ రాజ్యంపు జలజనయన.

కం. అనురాగము సొగసును గల
ఎనయము ప్రియభాషలాడు నతిసూక్ష్మదేహాం
బెనయునెడ గరఁగు వేగమె
వనితామణి కామరూప వరదేశజరో.

**కం.** తనదోషము దాచును పర
జనదోషము సంగ్రహించు సంతతము మదిఁ
దనువతిదృఢమై తగునది
వనజోద్భవలతాంగి వర్ణింపఁదగుఁ.

**గీ.** నేర్పుగలయది శుభవేషనియతి గలది
భోగములఁ బ్రీతి గలయది పొందునపుడు
నులువుసగఁరంగు జిక్కని చూడ్కిగలది
ధనము లార్జించు గుజరాతితరుణిదలఁప.

**గీ.** బహువిధములైన భోగము లొరగ రతిని
చతురయై కూడఁ గడుసంతసంబు నొంది
ప్రియున కుత్సాహము నొసఁగి ప్రియము గలది
మతి రహించనె సాగరానూపకాంత.

**గీ.** సతత సంభోగచతుర లజ్జాసమేత
మది నలంకారములఁ గోరు మంచిరూపు
గోరును బ్రచండవేగంబు గుణముఁగలది
చెలులమేటి త్రిలింగదేశీయకాంత.


**ఆ.** మెత్తనైన మేను మిగుల సాహసమును
గొంచమైన రతియు మంచిపలుకు
కలుగునంద్రు చెలువు గలుగదు పశుతుల్య
బరవసతులు లజ్జ తొలఁగరంద్రు.

# కామకళాతిథులు



కృష్ణపక్షము
శుక్లపక్షము
1 మస్తకము 15
2 నేత్రము 14
3 కపోలము
కంఠము 13
ఓష్ఠము 12
5 కంఠము 11
6 10
7 కుచములు 9
8 హృదయము 8
9 నాభి 7
10 కటి
నడుము 6
11 యోని
ఇంద్రియ 5
12 4
13 మోకాలు 3
14 మడిమలు 2
30 పాదాంగుష్ఠము 1

# మన్మథకళాస్థానములు



వ. మలయ సౌవీర దేశ కాంతలకును నిదియలక్షణము.

గీ. దుష్టమతులు మిగులధూర్తులు కోపనల్
చండసురతవాంఛ జరుగువారు
నఖము లుంచఁగోరలు నటియించు కొందరు కాం
భోజపాండ్య దేశ రాజముఖులు

గీ. మిగుల కొంచెము సురతంబు మేను వెగటు
చుంబనాలింగనమ్ముల సోలలేరు
వలచినప్పుడె కామించి వత్తు రింతె
తెలియఁ గాశ్మీర గాంధార దేశసతులు

వ. పర్వతప్రాంతముల నుండువారికి నిదియ లక్షణము. ఇంక జంద్రకళాలక్షణం బెఱింగించెద. ఈ చంద్రకళా స్వరూపంబు నందికేశ్వర శ్వేతకేతు పాంచాల కుచుమార చారాయణ శరసువర్ణనాభ ఘోటకముఖ గోనర్దగోణికాపుత్ర కూచిమార వాత్స్యాయన నౌద్దాలిక బాభ్రవ్య ప్రభృతులు తేటపడ నెఱింగించిరి. వారిమతంబులు సంగ్రహంబున వచియించి వర్ణించెదను. అందు నందికేశ్వరమతము ననుసరించి సర్వస్త్రీ సాధారణమైన చంద్రకళ వివరించెద.

సీ. శుక్లపక్షమునందు సుదతుల కెల్లను
కుడిపార్శ్వమునుండి కొమరుమిగులు

కృష్ణపక్షంబున నెడమ పార్శ్వంబున
వసియించి శిలసుంచి వసుపగదిగుఁ
దత్త్యమును బెత్తఁగింపుఁ దగ కృష్ణపాదక్షమి
నాఁడు బొట్టనవ్రేలినడుము నుండు
విదియనాఁ డఱకాలఁ గదిసి వర్తింపుచు
దదియను మడమల నొదిగియుండు

జవితి మోకాళ్ల లోపలఁ దగిలియుండు
పంచశనుపంటి యుర్వునందు పంచమితిథి
శోభియుంనుంష్ఠ నాఁ షష్ఠినాఁడు డొంప
సప్తమిని నుండు హృదయదేశమ్మునందు.

సీ. అష్టమి త్రినేయుండు నట కంఠంబున
నుండు నవమిని కర్ణంబునందు నలరు
దశమిని......
జెక్కున నేకాదశినివసించు
మునసి ద్వాదశినాఁడు మోవిపై నివసించుఁ
గంటఁ ద్రయోదశి నంటియుండు
నుదుటఁ జతుర్దశిఁ గదిసి వసించును
శిరమునఁ బౌర్ణమాసిని వసించు
కృష్ణపక్షంబునద్దు నిగతిక్షమంత
మాదియగుచుం బ్రతిపదాదిగాను

క్రమముగాఁగఁ జంద్రకళ యవరోహించు
నెడమపార్శ్వమందు సితులకును.

సీ. ముంగురుల్ దువ్విన మొనసి ఫాలమ్మున
 జనియించు నింక లోచనములందు
జుంబనంబునఁ గల్గు బింబాధరము మొన
 వంట నొక్కినఁ గళ ప్రస్ఫురించుఁ
జెక్కుకు ద్దిడ జెవులఁ గ్రందిటను దో
 ర్మూలమ్ములను మోపినిలువ
పాలిండ్లు కట్టిగాఁ బట్టినఁ జన్మున
 బిడికిటఁ దాటించ వృద్ధిఁ జెందు
నఱచెయిని నాభిపై నుంచి యప్పళింపఁ
గరికర క్రీడ నురుని సుందిరము నందుఁ
జేయు సుదయించు శశికళ చిగురుఁబోండ్లు
కని కళోద్రేకముల క్రమం బరయవలయు.

గీ. పడతిజానుగుల్ఫ పాదంబులను నంఘ్రి
యంగుళములఁ గూర్చి నడుమగాను
కడఁక నొత్తగాను క్రమమున జనియించు
చంద్రకళ మనోజ శాస్త్రకీర్తి.

సీ. ఏకార వైకార మీకార మాకార
 ములును కారము బిందువులును గూడి

యరవిందమాదియా నస్త్రపంచకమున
కాధారమంత్రంబు లగుచునుండు
నీయస్త్రముల నరుడీక్షణంబుల వెంట
గూర్చి యగ్నిప్రభ జేర్చి మదిని
ధ్యానంబుగావించి తగ బ్రయోగించి యా
వలశశికళ నంటవలయు నంద్రు

వరుస నీయస్త్రములనేయ వనితయొడల
స్థానము లెఱుంగవలయు నిశ్చయము హృదయ
కుచనయనగుహ్య కక్షముల్ గొమరుగాఁగ

వ. ఆ సిద్ధమంత్రంబు దనకన్నులను, వింటియుంమును, గూర్చి యగ్నికణాకారముగఁ బ్రయోగించ వలయు. 'ఐం'అను మంత్రము నట్లే కుచములను, 'అం' అను దాని కన్నులను, '[illegible]' అనుదానిని శిరమునను, 'ఊం' అనుదానిని మదనమందిరమునను బ్రయోగించి యగ్నికణములవలె నాస్థానములయందు నాటినయట్లు భావనజేసి చంద్రకళను స్థానమెఱిగి పట్టవలయును. ఈ మంత్రము లైదును అక్షరలక్షంబు జపంబుసేసి తద్దశాంశంబు క్షీరంబులనర్ఘ్యంబును, తద్దశాంశంబు ఘృతంబున హోమంబును, తద్దశాంశంబు బ్రాహ్మణభోజనంబును జేయ మంత్రంబులు వశంబులు. ఆమంత్రంబులం దొకటి యభిమంత్రించి తృ

ణాదులతోఁ దత్తత్తిథులఁ దత్తత్ స్థానంబుననే చాలుఁ గళ యంబగు. ఇది శ్రీనాథకవి మొదలైనవారి కనుభూతంబు. ఇంక గోణికాపుత్రమతంబు నెఱింగించెదను.

కం. శిరమును బాదము దక్షిణ
కరమును జనుగవయుఁ దొడలు ఘననాభియు నా
నురునిలు సురుజఘనముఁ గటి
మురువుగల్గు విపులకక్షములు జఘనంబుల్

గీ. చంద్రకళనుండి యుదయించు స్థానము లివి
ఇచట శీర్షంబు మొదలుగాఁ గృష్ణపక్ష
మునను బాడ్యమి మొదలుగా దినదినంబు
గడఁగియువరోహ మొనరించుఁ గ్రమముగాఁగ.

గీ. శుక్లపక్షమందు సారిదిగాఁ బాడ్యమి
యాదిగాఁగ జఘన మాదిసేసి
మరుఁడు మీఁదికేగయు మంత్రకంబుల నాలు
బిందుయుతము లగుచుఁ బెంపుఁ జెందు.

గీ. అగ్నికణములట్ల ధ్యానంబు గావించి
యంగసంఖ్యమైన యక్షరంబు
మునుపు జెప్పినట్లు కనుల నావేశించి
యువలఁ గళలనంట నమరునంద్రు.

వ. ఇంక వాత్స్యాయనమతం బెఱింగించెద

సీ. పద్మినీజాతికిఁ బాడ్యమి విదియయుఁ
జవితి పంచమియును సౌఖ్యదములు
చిత్తినియగు ప్రేయసికి షష్ఠి యష్టమి
దశమి ద్వాదశియును ద్రావకములు
శంఖిని తదియయు సప్తమేకాదశి
యల చతుర్దశి దినములద్రవించు
నవమి త్రయోదశి నాఁడమావాస్యయుఁ
బున్నమహస్తినిఁ బొందుదినము
వీరి కొక్కొక్కదినమున వేఱువేఱు
స్థానములు వల్కఁబడునవి సంగ్రహించి
చంద్రకళ లుబ్బు జాతుల సంగతిగనఁ
వేటగాఁ బల్కరించెదఁ దెలిసికొనుడు.

మం. బిగిగాఁ గంఠముఁ గౌఁగలించికొని
నాభి ప్రక్కలఁ జెక్కులన్
సొగసైయుండు నితంబభాగమున
నంచు ల్మోవ గోళ్లుంచ నె
మ్మొగమాఘ్రాణము సేసి మోవిగొని
యామోదించి సత్కారముల్
దగఁజూపించుచు వాలముల్ ప్రతిపదిన్
దాబద్మినిన్ దేల్చుతన్.

చ. విడియును పద్మినీసతిని
వేమరు మోవి నిరంతరసంప్రీతిచే
గుదిగొన నొక్కి చెక్కులను
కోమలమౌ జఘనంబునందునన్
బదముల గబ్బిచన్నులను
బక్వ ముఱింగి నఖంబులుంచి దా
గదిసిన మోదమందదె
సుఖద్రవ మోహిత మానసాబ్జమై.

శా. నిండారం బిగ గౌఁగిలించి కుచముల్
నెమ్మిం బిగంబట్టి మే
నిండన్ జుమ్మనుచుం గగుర్పొడువగా
నిండన్ దోడల్ గోరులన్
దండి నొక్కి రదంబులన్ బెదవి
మీఁదన్ బెట్టి గట్టంతలన్
మెండై యుండఁగ బద్మినిన్ గరములం
బేర్మిన్ గూడి రాల్లదే.

చ. మోవిరసంబుఁగ్రోలి కుచముల్
గడుగట్టిగబట్టి చన్మొనన్
వావిరి మందుఁ బెట్టుకొని
వైపమరన్ గుడిచేతముంగురుల్

దూపుచు గద్దుపూని
మదిమెచ్చుగ విహ్వలభావమందు . . .
భావజు కేళిఁ గూడఁదగు
పంచమినాఁడు కళల్ రహించఁగన్.

వ. ఇంకఁ జిత్రిణీజాతికిఁ జంద్రకళల్ దెచ్చుమార్గము.

క. అధరమాని కంఠ మాలింగనముఁ జేసి
పిఱుఁదులందు గోరు లెఱుఁగనుంచి
షష్ఠినాఁడు మిగుల నరమోఁడై చిత్రిణి
సతికిఁ గరఁచవలయుఁ జతురమతిని.

చ. కరమొక చేత . . . .
చేరిచి యాననో
ధరములు ముట్టి మోవిపయి
దంతము లుంచి నఖాళినాభి పు
ష్కరమున వ్రాసి మేన పుల
కల్ జనియింపఁగ మారునింటిలో
గరికర లీలఁగూర్పఁ గన్
చిల్కెడ యష్టమినాఁడు చిత్రిణిన్

ఉ. స్తనమధ్యంబుల నాభికాండముల బృ
ష్ఠంబందుఁ గర్ణంబులన్

వనజాతాస్త్రి గృహంబునన్ బిఱుఁదులన్
వామాక్ష్య హస్తంబులన్
గొనబుంజిన్నెలు గల్గినట్టి కొన గో
రుల్ కందువల్ నొక్కి పెం
పునఫాలమ్మున ముద్దుగొన్న శశిమిన్
బొందున్ గళల్ చిత్తినిన్.

చ. కడుబిగియారఁగౌఁగిటను గ్రమ్మరదమ్ముల మోవి నొక్కియుం
పడరఁగపోలచుంబనముఁ గైకొని కర్ణములం బిఱుందులన్
వెడవెడ గోరు లుంచి తనివిన్గనుఁ దమ్ములుమూసి నీతియుం
బాడమఁగురుల్ స్పృశింప సుఖముల్ గనుజిత్తినిద్రావిణిన్ దగన్.

వ. శంఖినికిఁ జంద్రకళ గల్గెడుమార్గము.

చ. చెలి తనుఁగౌఁగలించి వికసింపమనం బధరంబునొక్కఁగాఁ
కెలువుఁడు బాహుమూలముల జిన్నెలుగాగొన గోళ్లదువ్వుచున్
బలితపు గబ్బిచన్నుగవ పై నెలవంకల గుంపు లుంచుచున్
గలయుద్రవించుశంఖిని సుఖంబొనరున్ దరియున్ ద్రవంబుగన్.

గీ. కంఠహృదయ కర్ణగండభాగంబుల
గడిఁదిగోరులుంచి కౌఁగిలించి
మరునివిల్లు నివిరి సరసుఁడై సత్తమి
నాఁడుశంఖినిం జెనంగవలయు.

గీ. నఖములుంచి మదను నగరమ్ముచుట్టును
గాఁగిలించి మోవి గరచి నొక్కి
తనవశంబు సేయఁ దగును నేకాదశి
నాఁడు కామశాస్త్రనయవిదుండు.

వ. ఇఁక హాస్తినికిఁ జంద్రకళ దెచ్చెడిమార్గము.

ఉ. మదనుని యింటికుచ్చరత మార్గము బేడిదఁజూపి పైని నిం
పొదవఁగ నాభిమూలమున నొక్కవగన్ గిలిగింత వెట్టుచున్
ముదమున మోవియాని గొనచున్ననుగోరుల బ్రక్కలంటుచున్
మదవతిఁ హాస్తినిన్ నవమినాఁడుగరంచగ వచ్చునేర్పునన్.

క. చనుగవ ముద్దిడి చంకల
నునుగోరుల నుంచి మెల్ల నొక్కి మరుగృహం
బునఁ గరికరలీలా యిత
మున చతుర్దశినికరిణి ముదమునఁ జెందున్.

శా. నానాలింగనచుంబనంబులను విన్నాణంబునంజూపి పెం
పూనన్ గక్షకుచోరుదేశముల నత్యుగ్రంబుగాఁ గీరుచున్
. . . . . . . . నర్ధచంద్రకర సన్మానంబులన్ సల్పుచున్
పూర్ణాహాస్తిని దర్శపూర్ణిమల సంపూర్ణార్థితం జెందరే.

క. తనపై ననురాగముగల
వనితకునివి పనికివచ్చు వట్టిచెలులకే

యనువులు కొరగావనుచును
ముని వాత్స్యాయనుఁడు దెలిపె మొదలఁ గృతులన్.

గీ. హరియు శ్రీనాథుఁడాదియౌ పరసమతుల
నెట్టి దుష్కరమతినైన వృద్ధనైనఁ
గూడి ద్రవియింపఁ జేయఁగాఁ గొన్నిగతుల
ననుభవముగల్గి పల్కి రదెట్టులనిన.

గీ. మదనమందిరమున మృదువయి తామర
రేకువలెనె యుండు నేకనాడి
మైదు వ్రేళ్లు మునుఁగు నట్లువర్తులమయి
కుదురువలెనెయుండు నిదియుకొకటి.

గీ. ముడుతపడిన రీతి ముట్టిన మృదువయి
యుండుకొకటి మఱియు నొకటితలప
నావు నాల్క రీతి నధికంపు బిరుసుగా
నుండు వీటితావు లానర వినుతి.

క. మదనగృహ ద్వారమునకు
నెమునగబొడవుగనురంధ్ర మిమమంతదిదా
మృదువయిచెలఁగును . . దటుల
మొదవించుచులింగశీర్షమున నుదియింపన్

గీ. అర్ధచంద్ర నాడియందురు దా
నిదియె పద్మపత్ర మృదువుదలప

దాని కూర్ధ్వమందుఁ దగనువ్వు పువులీల
ముదుత గల్గియుండు ముక్కు రీతి.

గీ. మన్మథచ్ఛత్రమున నొక్క మదజలంబు
లియ్య రెండవపర్యాయ మిదితలంప
మదనసదనరంధ్ర మధ్యభాగంబున
ఘుటిక యొకటియుండు గుండు గాఁగ.

గీ. అదియు సంకుమద్దియ యట్లసచ్ఛిద్రమై
యుండు వందు శుక్ల మొదిగిపడిన
గర్భమగుచు నిలుచుఁ గామాంకుశం బని
మదను డోలయనుచు మానులనిరి.

గీ. దానిచుట్టును గ్రిమితతి దగవసించు
నవియు గండూతిఁగల్గించు నతివలకును
దానిక్రిందను బిరుసుగా దళముగల్గి
యావునాలుకగతిఁగడు నడఁగునంద్రు.

గీ. దానిపై లింగ మెనసిన యేని వ్రణము
లూనజనియించు నధమమహా స్థాన మదియ
గాన నీనాల్గుతావుల మాన మెఱిగి
యంగుళుల బాహ్యరతి సేయ నమరుసుఖము.

కం. కరికర . . . .

బరయంగఁగామాంకుశంబు నర్ధేందువనన్
ధర నంగుళివిన్యాసము
లెఱిఁగి తలిర్పగనుసేయ నెసఁగున్ గృతులఁ.

సీ. అంగుష్ఠము కనిష్ఠ యవిరెండుగాకను
మూఁడు వ్రేళ్లను గొంత మూడిచిపట్టి
నడిమి వ్రేల్సాచిన నయమగు కరికరా
కారహస్త మ్మిదిఁ కాముకులకు
పరమసాధనమగుఁ దరుణులఁ దమియింప
దీన నేమానినిద్రైనఁ గరఁగు
నటుగాన మధ్యమం బంగుళిద్వయముతో
మదనమందిరమునఁ బొడలఁ జేయు
వృద్ధయైనను ద్రవియించి వేడ్కఁ జెందు
ననుచుఁగొక్కోక కవి మొదలయిన వారు
బాహ్యసురతాంగముగ ముందు వల్కొనిరి
సర్వసమ్మతముగఁ గామ శాస్త్రమందు.

వ. ఫణిభోగమునకు లక్షణమెట్టిదనిన:

గీ. పాముపడగరీతిఁ బంచాంగుళులుగూర్చి
కదియఁజేసి మదన సదనమందు

నడుగుముట్టనుంచ నదిఫణిభోగంబు
నాఁగ వెలయు దర్పకాగమమున.

వ. ఈహస్తంబు హస్తినీజాతివారి కమరియుండు మఱియును.

క. తర్జనీమాత్ర మంగజాగారసీమ
ఘుటికపై నుంచ ద్రవియించుఁ గొమరుమిగుల
నదియ కామాంకుశంబని యఖిలకామ
శాస్త్రవేత్తలు తెల్పిరి సమ్మతముగ.

వ. ఈహస్తంబు హరిణీజాతితరుణీమణుల కొనరియుండును.

కం. అంగుష్ఠము తర్జనియును
సంగతిగా నర్ధచంద్ర సరవి నిల్పుచో
నంగుళు లర్ధేందుదగన్
రంగుగ నంగనల నెల్లఁ ద్రవియింపఁ దగున్.

వ. ఈయర్ధేందుహస్తంబుఁ బడబాజాతినాతులకుఁ దగి యుండు. దీనిమార్గంబు నంగుష్ఠంబు చంద్రనాడియందుంచి తర్జనికామాందోళిక లందు నిల్పి చలింపఁజేయ సురతజలంబు బహుళంబుగాఁ గల్గి కళోదయంబగు మరియును.

కం. రాధానందన వితరణ
రాధానందనపరాక్ర మస్మరణనిభా

రాధానందన సంభృత
రాధానందనరపాల రాజప్రణుతా

పృథ్వీ. దహాళకురుకొంకణ ద్రవిడలాట భోటాంగదం
పహూణశకగౌళ టెంకణ కళింగరాట్కన్యకా
ముహుర్ధృత కళాచికాముఖరవీటి కాపేటికా
మహాసిముఖసర్వత . . . తభూమి భృల్లాంఛనా!

గద్య. ఇతి శ్రీగురుచరణారవింద మిళిందాయమాన మానస
నెల్లూరి వీరరాఘవామాత్యతనూభవ సూరమాంబా
కుమార సంస్కృతాంధ్ర సాహిత్య లక్షణ
సార్వభౌమ శివరామనామ ప్రణీతంబైన
కామకళానిధియను కామశాస్త్రంబున
ద్వితీయాశ్వాసము.

*

# కామకళానిధి

## తృతీయాశ్వాసము.

క. శ్రీశరభ మహాదేవకృ
పాశాలికటాక్షలబ్ధ భాగ్యోదయయా
కాశీనేతుధరాసం
వేశితదానప్రసంగ ధృతసప్తాంగా.

వ. అవధరింపుము భద్రపాంచాలాది భేదంబులైన పురుషులు క్రమంబున శశ వృష తురంగ భేదంబులఁ బ్రసిద్ధులగుదురు; తత్క్రమం బెట్టిదనిన:

సీ. కోమలములుస్నిగ్ధ కుంతలములుఁగొప్ప
కన్నులు గుండైన చిన్ననోరు
చిన్నకోనవయవ శ్రేణులు కడురమ్య
ములు వర్తులములైన ముఖముదంత
పంక్తులుచేతులు పాదముల్మోకాళ్లు
గజ్జలుఁనూరువుల్ కంఠతలము
కడుచిన్నవై యుండు నున్ననై చెలువమై
యున్నమే న్వీతరో మొత్కారమయి

అరయ స్వల్పతరంబును నలఘువాస
నాభరితమైమ దనవారి నయముఁజెందు
పసిడిచాయ షడంగుళ పరిమితమగు
లింగ మమరగ శశజాతి రేఖఁబూను.

సీ. హితవాదిశిరమును నతిదృఢభుజములు
విస్తారమౌ ఱొమ్ము వెట్టప్రకృతి
తాఁబేటివీఁపు చందమున నుండెడి బొజ్జ
వెడఁదలై యెరజీర్లు వెలయుకోసలు
గలకన్నుఁగవహస్త తలముదరము లంఘ్రి
తలములు నెఱ్ఱనై తనరుమేను
బలిసి సత్వముఁగల్గి చెలువొందు దురుక్రూర
హృదయులు కఠినులు హీనమతులు

త్యాగరతులు భోగ తత్పరుల్ చంచలుల్
చారువేషు లధికసౌఖ్యకాము
లై నవాంగుళప్రమాణ కామాంకుశు
లరయ వృషభజాతినరులు తలఁప.

సీ. నిడుదలైదళముకా నెఱికురు ల్చంచల
లోచనములు గడు లోఁతునాభి
కంధర దంతము ల్కర్ణముల్నాసిక
నోరునుబాహువుల్ నుదురు కడుపు

వ్రేళ్లను బాదముల్ పీనులు దీర్ఘముల్
గానుండువా రతి పీనవక్షు
లంగనాలోలుమహాశను ల్లోభులు
కృశదేహులతిదీర్ఘ దశనవసను
లతుల నవనీతశీతల హారివీర్యు
లధికగంభీరభాషణుల్ పృథులమూర్తు
లగుచు నుదురగపురుషులు ఖ్యాతిగనిరి
ద్వాదశాంగుళ లింగప్రమాణులగుచు.

వ. ఇంక రతిభేదంబు వివరించెద నదియును సమరతంబును. నుచ్చరతంబును, నీచరతంబును నత్యుచ్చరతంబును నతినీచరతంబును నొక్కొక్కటియు నిట్లు గూడ నవవిధంబులు.

క. హరిణీశశజాతులకున్
దురగీవృష జాతులకును దొరసినయెడలన్
కరిణీహయ జాతులకును
ధర యోగము సమరతంబు త్రైవిధ్యముగున్

సీ. ఈమూడువిధముల నెసగును సమరతి
నీగతి భేదంబు లేర్పరింతు
హరిణీమహిషులకు నట వృష నరునకు
విదితంబుగా రతి వెలసెనేని

నీచరతంబగు నివి రెండు నియతిని
నత్యుచ్చరత మశ్వ హరిణులకును
నెగడు కరిణీశశులకతి నీచరతము లెల్ల
నికృష్టము లెటుల నమరునింట

ఋతుక్రమున బుట్టమిగణంబు,
అదియు నుత్తమమధ్యమా రూఢబలములై
కండూతిఁగల్గించుఁ గ్రమముగాను

గానలింగంబు కొంచమై కదిసెనేని
యల్లకండూతి యణఁగక యధికమగును
కావునను నీచరతమున గలుగదు సుఖ
మంగనలకెల్ల నిదినిశ్చయము తలంప.

క. అతివల వరాంగమధ్యం
బతిమృదువయి యుండుఁగాన నతివృధు లింగ
క్షతికోర్వక నొప్పియగున్
మితమైన రతంబుసౌఖ్య మేదుర మవనిన్.

మ. సమమై తారమునై దృఢంబునయి శశ్వన్మోహదంబైన లిం
గమునన్ రక్తభవక్రిమివ్రజములన్ నాశమ్మునుం జెంద మూ
లమునన్ బ్రామియణంగికామజల జాలప్రాప్తి హర్షించి సం
గమసంజాత విలీనతా ప్తినతి వేడ్కలాంచరే నిచ్చలున్.

వ. వీనిలోఁ జిరపాతంబు మధ్యమపాతంబు, శీఘ్రపాతంబున నరేతఃపాతంబులు మూఁడువిధంబులు. చండవేగంబు, మధ్యమవేగంబు, మందవేగంబు నన తద్వేగంబులు ముత్తెఱఁగులు. చిరక్రియయు, మధ్యమక్రియయు, లఘుక్రియయు నని యాక్రియలును త్రివిధంబులు; నివి యొకటొకటిగూడ నష్టవింశతి భేదంబు లయ్యెను.

గీ. చండవేగమైనఁ జాలఁగా ద్రవియించు
మిగులనొడలు విరుచుతగుల మధిక
ముగజనించు మంద మగువేగమున విప
రీతమిదియు శాస్త్రరీతి తలప.

క. మధ్యమ వేగంబునఁ గా
మధ్యమముగఁ గామమోహ మహిమలు గలుగున్
బుద్ధ్యాప్తి నెఱిగిసురతం
బభ్యాసింపంగ వలయు నతి మోదమునన్

వ. కావునఁ బురుషనారీప్రమాణంబు లెఱింగి వాతపైత్త్య శ్లేష్మ ప్రకృతులును, గంధర్వాది సత్వంబులును జాతులును నభ్యాసకాది భేదంబులును ప్రీతులును దేశధర్మంబులును దేహసామ్యంబులును దత్తజ్జాతులకుఁ దత్తద్దివసంబులును గళలుండు నవసరంబులును నెఱింగి కామాంకుశ కరికరాది గుహ్యోపచా

రంబుల లాలించి నఖక్షతదంతక్షత సీత్కారాది బాహ్యోప
చారంబులఁ దేలించిన మదవతులకు మదనసంబువదలి పదనొ
సంగి మృదుతరంబై యుండిన పిమ్మట క్రీడింపదగు. చండాతి
చండ వేగంబుల శుక్లపాతంబు వేగంబుగానగు.

సీ. అమరు వృషాధిరూఢము తిలతండు
లాఖ్యము జఘనము యిత్థికంబనఁగ
ఊరూపగూఢంబు క్షీరనీరంబును
వల్లరీవేష్టితా హ్వాయములనఁగ
లాలాటికంబున జోలగానెన్మిది
భేదంబులగునందు వేఱువేఱు
వీని లక్షణములు వివరింతు నెట్లన
జతిపదంబునతన పదములుంచి
వరుసమఱియు నొక్క కురువుపై దనయూరు
వుంచి భుజముమీఁద గుంచి భుజము
వదన మొక్క చేతఁ వంచిముద్దిడినఁ వృ
షాధిరూఢనామ మయ్యె జగతి.

గీ. స్త్రీపురుషు లొక్కరొక్కరు సెజ్జమీఁద
వ్యత్యయమ్ముగఁ పన్నుండి బాహువులను
నొక్కరొక్కరి జఘనంబు జిక్కఁగాఁగ
లింపఁ దిలతండులాఖ్యమై పెంపుఁ జెందు.

గీ. జఘనసీమవిభుఁడు సరసుఁడై కూర్చున్న
మమత యధికమగుట మగువ యపుడు
వదలకుండవిభుని వరకట బిగియించి
పట్టుసాగి ఘనము పొందుఁగాంచు.

కం. వరుఁడు పరాకుగ నుండగ
తరుణీమణి వెనుకఁనిలిచి దాగుచుఁ గన్నుల్
కరములను మూయఁ గుచకృత
పరిరంభము లధికమనఁగ బరగుం గృతులన్.

కం. సురతానంద సుఖంబున
పరవశయగుఁ తరుణితొడల పైఁగన తొడలన్
పరిరంభణం బొనర్చినఁ
[illegible]యగనూ రూపగూఢ మనఁ జెలువొందున్
[illegible]కలాంగంబులఁ దంపతు
లొకరొకరెడ లేక వదలనోపక బిగియన్
నికటముగఁ గౌఁగలించిన
నకలంక క్షీరనీర మనఁజెలువొందున్

గీ. తీగచుట్టుకొన్న తెఱఁగునఁ విభుమేను
గలయఁబ్రాకి బిగియఁ గౌఁగలించి
వనిత ముద్దుగొనిన వల్లరీవేష్టితఁ
నంజ్ఞఁజెందు కామ శాస్త్ర సరణి.

గీ. మోము మోమును ఫాలము ఫాలమును
నేత్రయుగము నేత్రయుగము నోష్ఠమోష్ఠ
మురము రమ్మునఁగూర్చి బెనఁగఁగా నొకటి
లాలాటికంబనంగ లక్షితమగు.

వ. నిహితంబును నిమీలితాస్యంబును దిర్యగాఖ్యం
బును నుత్తరోష్ఠంబును బీడితంబును సంపుటంబును నను వక్త్ర
కాఖ్యంబును బ్రతిమోదంబును సమోష్ఠంబును నర్ధచుంబనం
బును నన చుంబనంబులు పదివిధంబులనఁ బఱఁగును

గీ. శిరము కల్ళులు మోవియు జెక్కుటద్దములును
గుచయుగళంబును గళము నోరు
చుంబనమునకైనఁ జోటులంచును సర్వ
దేశజనులవలన దెలియఁబడును.

గీ. మఱియుహీన దేశ మానవు లతికామ
మోహితాత్ములగుటఁ బాహుమూల
నాభిమూలమదన నగరంబులను చుంబ
నములు సేతురంద్రు క్రమముగాఁగ.

గీ. సుదతి యలుక జేసి చుంబించకుండిన
విభుడు పడతినోట బెదవియుంచి
బలిమిజేసి కదియ బట్టిముద్దిడ నది
విహితమనఁగ జగతి నెగడునందు.

గీ. ప్రియుని వదనమందు పెదవియుంచిన బతి
చుంబనంబు సేయ సుదతి తాను
వరుని మోవిగొనక పర్శించియుండిన
స్ఫురితమనెడి పేర బోల్చునిదియు.

గీ. కన్నుగవ మోసి విభుని వక్త్రంబునందు
పడతి తననాల్కనిడి ముద్దు నిడినయేని
అది నిమీలితాస్య మని కామశాస్త్రజ్ఞు
లనిరి భోగవేళ లందుదెలియ.

గీ. నెలత వెనుక ప్రక్క నిలచి కుచమ్ముల
నొక్కచేత బిగియ నొక్కిపట్టి
రొక్కచేత మోవి రొకటిచుంబించిన
తిర్యగాఖ్య మనుచుఁ దెలియబడియె.

కం. బలు మోహంబున కామిని
బలుమొనలఁ విభుని మోవి పట్టినవిభుడుఁ
జలిదీర బెదవిఁ గైకొని
యలరించిన నుత్తరోష్ఠ మనఁ జెలువొందుఁ.

కం. వెలితన కొనగోరులవడి
పలుచేలఁ ముడిచిపట్టి . . .

గీ. పూర్చిమార్చి పతియు నుగువయు చుబుకంబు
పట్టి మోవిముద్దు పెట్టుకొనిన
మోహమగ్గలముగ బుట్టుగావునను
సువదనమనుచు దెలియ బలుకబడియె.

గీ. అలసి నిదురబోవు నంగనమేల్కొన
తలచితలచి విభుడు తత్పరతను
గళమునాభిమోవి కన్నులుముద్దిడ
నదిప్రబోధకాఖ్య మనఁగబరగు.

గీ. మగువ విభుడుగూడి మనుతనన్యోన్యంబు
పెదవులందుపెదవు లదిమియుంచి
నాల్కనాల్కగూర్చి నయముగా జుంబించి
నదిసమోష్ఠసంఖ్య నమరియుండు.

గీ. కాంత తనకన్నముందుగా గరచదలచి
బాహుమూలమ్ములను పంచబాణునింట
మోహమతిశయమైయుండ ముద్దుగొనిన
నర్థచుంబన మనిపల్క నగునుగృతుల.

వ. మరియు నింక ప్రాంత ప్రతిబింబ సంక్రాంత ప్రభృతి చుంబనంబులు గలవందురు. అవియు నింతంతఖ్యాతంబు లగుటచే రచియింపంబడవు. ఇంక నఖక్షతంబులు. కంఠంబున, గళంబుల, జఘనంబుల, స్తనంబుల, వీపున, దోర్మూలంబుల,

హృదయంబున, పార్శ్వంబుల, గుహ్యాంబుల, నితంబమ్ముల, నాభిని, గడ్డంబుల, నొనర్పవలయు నివియును, ఛురిత మండల, అర్థచంద్ర, మయూరపాద, శశప్లుత, ఉత్పలపత్ర, భేదంబుల నారు తెరగులుగా నొప్పియుండు

క. చెక్కుల గంఠ తలంబున
బ్రక్కన మోవినినురోజ పాళిగోరుల్
నొక్కక సులువుగనిల్పిన
నెక్కొను పులకలును మేన నిదిఛురితమగున్.

క. చిరుదుల నూరువులంకం
ధరను గుచంబులును గుహ్య తలమున గోరుల్
సరిగానొక్కటినిల్పిన
నరయఁగ నిది యర్థచంద్ర మనఁగాఁబఱగున్.

గీ. ముఖమునందు కంఠమున నుదరంబున
కుచయుగంబునందు గోరు లెదురు
గలుగవరుసగానుఁ గదియింపమండల
కంబనంగనగు నఖక్షతంబు.

గీ. ఒక్కచోటవ్రేలు తక్కదక్కినవ్రేళ్ల
గోళ్లచూచుకమున గూర్చి నిలుప
నదిమయూరపాదమని కామశాస్త్రజ్ఞు
లెంచి మోదమొందుదురనుచు సతము.

గీ. అయిదు వ్రేళ్లగోరు లగ్రముల్ మోపగా
గబ్బిగుబ్బజముల గదియు జేయు
నదిశశప్లుతాఖ్య మగు నఖక్షతమని
పేరునిడిరి శాస్త్ర సారఘణితి.

క. మరునింట పీపునం గుచ
భరమున రేఖాత్రయ౦బు భాసిలగోరుల్
సరిగల్వరీతి నిలిపిన
ధరనుత్పలచిత్ర మనంగ దనరుఁగృతులఁ.

గీ. అలుకవోడమిం ప్పు డతి మోహాభరమున
నొడలు గరగునప్పు డెడయునపుడు
మదము గ్లునపుడు మతినిద్ర వేళల
నొగి నఖక్షతంబు లుంచవలయు.

వ. ఇంక రదక్షతంబులు గూఢకంబులును నుచ్ఛూన్న కంబును ప్రవాళమణియు బంధకంబును ఖండాభ్రకంబును గోళ చర్చకంబును అనషడ్విధంబులు, ఈదంతక్షత నఖక్షతంబులను చితస్థలంబులందు నుంచదగు. నయనంబులు దక్కఁ దక్కిన యెడల సీత్కార హీంకారపూర్వకంబుగ నుంచిన చంచలాక్షు లు ప్రియంబునొందుదురు. నాయికా నాయకులు నున్నిగమ్ము లును సమానంబులును కుంద ముకుళాకారంబులును శిఖరా రోపితంబులు నగు ప్రశస్తదంతంబుల మృదుప్రయోగంబు సేయ

నగును. అవ్విధానంబున నతిఖర్వదంతంబులును కరాళదంతంబు
లును నైన వధ్యంబులు. తల్లక్షణంబుల నెఱింగించెద

సీ. అధరంబుపై మొన లంటఁగ మాలిన దం
తంబుఁ గూడ రదాళినిచ్చు

. . . . . . . . . . . . . . . . . . . .

గూర్చి నొక్కిన యది గూఢకంబు
ఎడమ చెక్కిలిమీఁద నిసుమంత పలుగంటి
నొనర నొక్కుటన యుచ్ఛూనకంబు
రదయుగ్మమున మోవి గదియించ నూగించు
యుందంబుగా నగు గందకంబు
గళకపోల వక్షముల రేఖగీచ
ఖండాభ్రకంబనంగ నమరియుండు
బయనమవుడువీపు పలుగుర్తుగా దంత
సమితియుంచ గోలచర్చితంబు.

వ. ఇంక గచాకర్షంబు లెఱింగించెద నవియును భుజం
గవల్లికంబును, సమహస్తంబును, దురంగరంగకంబును, గామా
[illegible]ంసంబును, నన నాల్గువిధంబులు. అవియెట్లనిన.

[illegible] నెఱి కురులు చుట్టి కరమున
గళమును మదనార్తుఁడగుచు గదిసిన యది దా
[illegible] పమోగియైనుఖ

*

కరముగుటభుజంగవల్లి కంబనబరగున్.

గీ. రెండుచేతుల నెఱికురుల్ రెమ్మిపట్టి
కలియుగాంతుడు సమహస్తకం బనంగ
నటుల బలుమారువిడుచుచు నలమిపట్టి
ధారుణి దురంగరంగమై తనరుచుండు

గీ. వర్ణ దేశంబున గల కచభారంబునూని
ముద్దిడదంపతు లొక్కరొకరు
ననేక మోహంబునను సురతాంతమందు
ధ్వజనులుదీసి గామాపతంసమంద్రు

వ. సంతాడితంబును, బతాకంబును, బిందుమూలంబును గుండలంబునన తాడనభేదంబులు. తల్లక్షణంబు సెప్పెదను.

గీ. ఉపరి రతమందు ప్రియునురము ముష్టి
తాడనము సేయ నదియసంతాడనంబు
విభుడు రమియింప నరచేత బ్రియునితోడ
నంబడి పతాక సంజ్ఞమై నయనుగాంచు

పిడికిలించి బొటనవ్రేలుపోకగ విభు
వీపునందు దెబ్బలై చెనేని
యదియు బిందుమూల యనికామ తంత్రజ్ఞు
లనిరి సురతవేళలందు దలప.

ఆ. పురుషుశిరమునందు బొట్టనవ్రేలితో
నడిమి వ్రేలుగూర్చి యదిమెనేని
విటుడు సురతమునకు వేగనారంభించుఁ
గానకుండలాఖ్య ఘనతగాంచు.

వ. మఱియు జపేటంబును జబుకఘాతంబును బంచాంగుళంబును మొదలైనవి కొందఱిచేత నెన్నబడియె. నవి నీచనాయికా నాయకంబు లగుట హేయంబులు. హుంకృతంబు స్తనితంబు ఫూత్కారంబు హూత్కృతంబు నన సీత్కారంబు లేనువిధములు ముఖ నాసికా సహితంబుగా నుచ్ఛ్వాసంబొనర్చుట హుంకృతంబు మేఘరవాకారంబున మ్రోయు స్తనితంబు భుజంగోచ్ఛ్వాసరీతి నొనర్చుట, ఫూత్కృతంబు జలంబుల వర్షధారలట్లు మ్రోయుట హూత్కృతంబు, దంతక్షతాది సమయంబుల రసనాగ్రంబుననూర్పు నది సీత్కృతంబునగు. ఇంక మణిత భేదంబు లెఱింగించెద. కోకిలరవంబును శుకరవంబును లావుకరవంబును హంసరవంబును జక్రవాకరవంబును బారావతరవంబును బికరవంబు నన నెన్మిది తెఱఁగులు. కంఠంబున నవ్యక్తమధురంబుగ సురతంబు నొనగోరు లొల్చిన చందంబున లయబంధంబుగా నుచ్చరించిన మణితంబు లననొప్పు. నివియన్నియు బాహ్యోపచారంబులు. ఇంక చతురశీతిబంధంబులకు లక్షణంబు లెఱింగించెద. నెట్టులనిన:

క. తేజఃప్ర . . . . . . తదినరాజా
రాజమహా రాజభీమ రవికులరాజా
రాజద్గుణకవి భోజా
భోజసుతా రమణ నమన పూజితతేజా.

మాలిని. జేతృత్వాత్తాశేష దేవేంద్ర భోగా
ఖ్యాతిస్థాయద్గర్వ దుర్వారవీరా
రాతిస్త్రీ దుర్గాభీర్ణ . . . . భ్రూణహాఖ్యాజాత
శ్రేయాజై త్రయాత్రాపటాహా.

గద్యము. ఇది శ్రీగురుచరణారవింద మిళిందాయమాన
మానస నెల్లూరి వీరరాఘవామాత్యతనూభవ
సూరమాంబా కుమార సంస్కృతాంధ్ర
సాహిత్యలక్షణ సార్వభౌమ శివరామ
నామప్రణీతంబైన కామకళానిధి
యను కామశాస్త్రంబునందు
తృతీయాశ్వాసము.

*

# కామకళానిధి

## చతుర్థాశ్వాసము

క. శ్రీరంజిత గుణహారా
హారామలకీర్తికా విహారాధారా
ధారా దదానసారా
సారహిత వంశదీప జయసింహానృపా

వ. అవధరింపుము. ఇక బంధభేదంబు లెఱింగించెద. ఆ బంధంబులకు నుత్తానకరణంబులును తిర్యక్కరణంబులును స్థితకరణంబులు నుత్థితకరణంబులును వ్యానకరణంబులును నన నైదువిధములు. నారీరత్నంబు పల్యంకికాతలంబున బన్నుండి నప్పుడు తత్పాదంబులు కరంబులుపట్టి పట్టుబంధంబు లుత్తాన కరంబులు. పువుబోడి ప్రక్కవాటుగనైన ప్రక్కగనైన కుడి ప్రక్కగనైనం బవ్వళించియుండ బురుషుం డభిముఖంబుగ బవ ళించి పట్టునవి తిర్యక్కరణంబులు. అంగనామణి కూర్చున్న ప్పుడు పురుషుండు పైకొని పట్టుబంధంబులు స్థితకరణంబులు. మగువ నిలుచున్నప్పుడు స్తంభకుడ్యాదు లానికగానుంచి పురు షుండు పట్టుబంధంబు లుత్థితకరణములు. కోమలాంగి కరం

బులు పాదంబులు పాన్పునసాని తిర్యగ్జంతువులరీతి వ్రాలిన పురుషుండు వెనుకగ నిలిచి పట్టుబంధంబులు వ్యానగరణంబులు. ఇవియైదును బురుషకృత్యంబులు, ఇక బురుషుండు రతిశ్రాంతుండై బవ్వళించినపుడు దనివినొందక పురుషుని పైకొని లతాంగి పట్టునవి విపరీత కరణంబు లనజను.

గీ. గోణికాపుత్ర బాభ్రవ్యకూచిమార
నందికేశ్వర వాత్స్యాయ నాస్మదాదు
లుచ్చరించినబంధంబు లొనర నేర్చి
తేటపడబల్కగించెద దెలిసికొనుడు.

వ. అందు ప్రథమంబున నుత్తానకరణంబున గ్రామ్యంబును నాగరకంబు నుత్ఫుల్లకంబును విజృంభితంబును నింద్రాణికంబును నింద్రకంబును బార్శ్వసంపుటితంబును నురస్ఫుటంబును నర్ధాంగనిపీడితంబును జృంభితంబును ప్రసాధితంబును వేణువిదారితంబును శూలచితంబును గాఢ్కటంబును ప్రేంఖాలితంబును పద్మాసనంబును నర్ధపద్మాసనంబును బరివర్తనంబును నిబిడితంబును సమపాదంబును త్రివిక్రమంబును వ్యోమసదనంబును స్మరచక్రంబును నవిదారితంబును సామ్యంబునన ముప్పదినాల్గుభేదంబు లనబడెను

చ. చిలుకలకొల్కి పాన్పుపయి జెల్వమరగ బవళించియుండగా
నలువుగ దాసియారువులు నందకుమారుడు నై జజాను నీ

మలపగ నిల్పివల్మరును మారుని కేళిని ... గావునన్
తెలియగ గ్రామ్యబంధమని తెల్పిరిదీని ముదంబుమీరగన్.

మ. యమునాసైకతసీమయందు గడు నొయ్యారంబు గారాధికా
రమణిన్ బూవుల సెజ్జ జేర్చి చెలువా రన్ తత్పరద్వంద్వమున్నం
దముగా గజ్జలజేర్చియూరువుల దత్కాండోరువుల్వేది మో
దముసంగూడిన నాగరాఖ్యమగు బంధంబంద్రు ధాత్రీజనున్.

మ. కామినికించి దున్నతముగా జఘనం బెగయెత్తి కటి తటా
ంతులక్రింద బాహువులు చేరిచికృష్ణ కటిద్వయంబాగిన్
ప్రేమను జేతులందునిడ ప్రీతివిభుండు కుచంబులాని యు
ద్దామగతిన్ రమించినిది దానగుఫుల్లక నామబంధమై.

వ. ఇది బడబాజాతిస్త్రీకయినది, దీనినే యుత్ఫుల్లకంబ
నిన్ని యందురు.

మ. . . . . . . . . . . .

. . . . . . . . . . .

. . . . . సుముఖిరత్నము జానువుల్ మ నికెంపునన్ రతింజేర్చి
ఇది యింద్రాణిక బంధమంచనిరి గాఢకామశాస్త్రంబునన్

వ. ఇది హరిణీతురంగుల కయినది.

చ. సతితన బాహుమూలముల సందున గట్టిగ నాత్మజానువుల్
జానికిలబెట్టి పాన్పుపయి వెల్లకిలన్ బవళించియుండ నా

మితిగముగారిపాదముల మీదనుదత్కటియుగ్మముంచి యా
న్నతకుచయుగ్మమాని రమణన్ రమియించిన నింద్రకంబగున్.

వ. ఇది కరిణీజాతి స్త్రీకిని, శశజాతిపురుషునికి నైనయది.

మ. అలరుంబోడి నిజోరువుల్ పొడవుగా నర్ధమ్ముగా సాచి ని
శ్చలమైయుండగనెత్తి కాముని లు విస్తారంబుగాగన్ విభుం
డులదోడ్తో నెమరొద్దుచుండ హరిచేతోరాగముప్పొంగ
న్నలరంగూడవిజృంభితాఖ్యమను బంధంబయ్యె జిత్రంబుగా.

వ. ఇది బడబావృషభులకైనది.

చ. చెలితన రెండుపిక్కలను శ్రీహరికౌనుబిగించిపట్టి భూ
తలమున జేతులానుకొని తలడమీదను జేరియుండగా గ్రమ
గులుగు మెరుంగుగుబ్బలను గోరులనొక్కుచు మోవియాను
బ మరుగూడ సంపుటిత బంధమునా గణుతింపగాదగున్.

వ. ఇది హారిణీ శశుల కయినది.

క. చిక్కన్ బిక్కలనాథుని
బక్కలబిగియించి పాన్పుపై బవళించున్
జక్కెరవిల్తుని కేళిన్
[illegible]క్కగమరిగూడ పార్శ్వసంపుటిత మగున్

వ. ఇది బడబాశశుల కైనది, ఇంక స్ఫురదశ్వనాథుని
మతంపు బంధబులు చెప్పెదను.

చ. జలజదళాక్షి పాదములు చక్కఁగ రెండును గూర్చి సాచి పూ
తలిమమునన్ బరుండి ప్రమదమ్మునబైకొని యమ్మురారి బో
ర్గిలఁబవళించియుండ మృదురీతిఁగనూరువులం దదీయ ని
శ్చలమదనధ్వజంబు సరసం బిగియించిన బీడితంబగున్.

వ. ఇది శశజాతిస్త్రీకిని తురంగజాతిపురుషునికి నైనది.

మ. అలరుంబోఁడి నిజోరుకాండములపై యాత్మోరువుల్ చుట్టి ని
శ్చలతన్ మేన్ బగియూర గాఁగిటను జేర్పం శౌరియుం మోహమ
గ్గలమై గ్రమ్మక మీఁద వ్రాలిధర మోకాళ్లుంచి మోహానుచుం
గళలం బట్టుచు గూడ వేష్టిత సమాఖ్యంబైన బంధంబగున్

వ. ఇది బడబా వృషభులకైనది.

మ. తరుణాలోకశిఖావతంసముఖర ద్వంద్వమ్ము చేనూరువుల్
సరిగా రెండును గూర్చి పట్టుకొని లీలాహాసము ల్మీరగా
విరిసెజ్జం బవళించియుండ హరి పృథ్విన్ గొంతు గూర్చుండి
వెన్కం రమియించగా నిదియుదా నుద్భుగ్నబంధంబగున్.

వ. ఇది కరిణీవృషభులకైనది.

చ. వనితనిజోరు కాండములు వరుసగ రెండు పగూర్చి నా
థుని యురమందునుంచిన మృదుక్రియ వాని పయింబరుండియు
. . . రెండు మూఁపులు కరాబ్జయుగమ్మునబట్టి హ్లాఘువ
మ్మున మురవైరిగూడనిది భూమి న్నుస్ఫుటబంధమై చనున్.

మ. ఒకపాదాబ్జము నాథుపేరురమునం దున్నించి పైవంచి వే
రొకపాదంబు తదీయహస్తమునను ద్వ్యత్రిక్కయున్నాఁచి బా
లికపూసెజ్జను బండియుండగను బాలిన్ శౌరిపైకొన్న యా
నకసర్థాంగ నిపీడితాఖ్యమగు బంధంబయ్యె సిద్ధారుణిన్.

వ. ఇది బడబాతురంగజాతులది. ఇక గోణికాపుత్ర
మతంబెఱింగించెదను.

మ. చెలిజానుద్వయమున్ భుజాగ్రములచే జిక్కంబిగంబట్టియుం
గ్రుఘులమీఁదం గటియుగ్మముంచుకొని వక్షోజద్వయిన్ రెండుచే
తులబట్టి మోవిదరమందున్ దంతము ల్నిల్పుచున్
గలయన్ జృంభిత నామబంధమని విఖ్యాతంబులోకంబునన్.

చ. చెలువుని ఫాలభాగమున జేరిచియొక్క పదాంబుజాతమున్
తలిమముమీఱ వేరొకపదంబొగిసాచి సరుండినన్ మదం
బలరగ దత్కుచద్వయము నైనభుజంబులనైన బాహ్వ సీ
మలనైనం గరంబుల నమర్చి రచింప బ్రసాదితంబగున్.

అతిపదముక్కటి భుజంబునందు జేర్చి
చేరి రెండవకురువుపై నూరుచుండి
మాటిమాటికి నీగతి మార్చిమార్చి
కలియ వేణువిదారిత కరణమయ్యె.

ఒక్కపాదంబు శిరముపై నుంచి యొకటి
భుజముపై నుంచి క్రీడింప భామినీ వి

శూలచిత్ర బంధమనగను సొంపుమీరు
ననుచువచియించె ముదిలవాత్స్యాయనుండు.

మ. చెలియున్ పానుపుమీద జంద్రముఖదా బన్నుండి పాదాంబుజం
బుల నడ్డంబుగ నాథునాభిపయి సొంపుల్దీర నానించినన్
జలజాతాక్షుడు వారిపై నడిమి మించన్ దత్కటిం బట్టిదా
నలువై యుండ ... గర్కోటక బంధమయ్యె చిత్రమ్ముగన్.

వ. ఇది హరిణీ శశులకైనది.

మ. చిగురుంబోడి పదద్వయీతలములన్ శ్రీకృష్ణు మధ్యంబునన్
దగగానిల్పి కరద్వయిన్ గరముల్ పట్టి కయుయ్యాల లూ
గగతిం బల్మరు చండవేగ మమరంగూడ స్మరారాతి చె
ల్వగ ప్రేంఖాయితబంధ మంద్రుజనముల్ పూవిల్తు శాస్త్రం [బునన్

వ. ఇది హరిణీవృషభులకైనది.

ఉ. సరసిజనేత్రు దక్షిణభుజంబున దక్షిణపాదముంచి యూ
చరణముమీద నడ్డముగ సాచినవామపదాంబుజాత మ
చ్చెరువుగ నామ ... భుజము జేర్చి పరుండిన లేమగూడినన్
హరువగు పద్మకాసనము గానుతిగాంచిన బంధమైకగున్

వ. ఇది కరిణీశశుల కయినది.

గీ. పతిభుజాశీర్షమున నొక్క పదముసాచి
దానిపై నడ్డముగను పదంబుదాచి

పడతిపవళింప శ్రీహరి పైకొననిది
యూర్ధ్వపద్మాసనంబన నమరియుండు.

మ. సతిదా సాధన జేసినట్టివగ హెచ్చన్మోహముప్పొంగ సం
గతి మోచేతుల రెండుసందులను మోకాళ్లందగం గ్రుచ్చిహ
స్తతలంబుల్వడిగూర్చిపట్టి మెడక్రిందం జేర్చి పన్నుండగా
జతురుండప్పుడు గూడబంధురితసం జ్ఞంబైనబంధం బగున్

వ. ఇది కరిణీశశుల కైనది.

మ. చలి మోకాళ్లను పైకిసాచుకొని మోచేసందులం గ్రుచ్చి చే
తులు రెండొక్కటిగాగగూర్చి మెడక్రిందం జేర్చి పన్నుండ నె
చ్చెలిముం జేతులు రెండు శౌరితన మోచేసందులం గూర్చి చె
న్నలరం గూడిన నాగపాశమధుబంధం బయ్యె చిత్రంబుగన్.

ఉ. ముద్దులగుమ్మ బానుపున ముందుగదా భవళించిపాదముల్
ముందుగ జేతులన్నిడిన మోదమునన్ హరి రెండుచేతులన్
ముద్దియ జానుసందుల సమ్ముఖ్యాలవై ఖరి గ్రుచ్చికంఠమున్
బద్ధుగగాగలించనిది బంధముసంయమనాఖ్యమై తగున్

క. మొగము మొగమ్మునిూద భుజముల్
భుజయుగ్మముమిూద జంఘికా
యుగళము జంఘలందునిడి
యొక్కటిగాం దగగూర్చియుంచి యు

మ్మగువపఱ్ఱఁ మురారి గరిమంబున
గైకొన గూర్మబంధమై
నెగడు ధరిత్రిసాధనలు
నేర్చినవారొనరింతు రింతియున్.

గీ. మొగము మొగము చేర్చి భుజముల బిగియించి
చాన రెండుతొడలు సాచి శౌరి
నడుముబిగియ నదిమి ముడివేయ బరివర్త
నాఖ్యబంధమై నయమ్ముగాంచు.

గీ. ముదితయూరులు నిజపాదములను పార్శ్వ
ముల నొదుగద్రోసి యందుపై మోవినుంచి
కూడనేసియు నిదియు నిపీడితాఖ్య
బంధమగు గామశాస్త్ర ప్రపంచసరణి.

వ. ఇంక నందికేశ్వరమతం బెఱింగించెదను.

క. తరుణితన పాదయుగళము
హరియూరువు లందునిల్పి యటబవళింపఁ
ఉరమురము చేర్చి పైకొన
బరువడి సమపాతనామ బంధంబయ్యెఁ

గీ. పతిపదంబొక్కటి ధరిత్రిసాచి
రెండవపదము పురుషుఁడు తనతలపైని నిలిపి

రెండుచేతుల భువి నాని యుండగూడ
నిది త్రివిక్రమకరణమై యొప్పుచెందు.

గీ. కాంత తనరెండుపాదము లాకాంతుశిరము
నందునిల్పి పవళింపగా నతడు ప్రేమ
గుచయుగము రెండుచేతులగూర్చి పట్టి
కలియనిది వ్యోమ పదనామకలితమయ్యె.

గీ. నళినముఖి రెండు యూరులనడుమనిల్చి
విభుడుచేతులు రెండు పృథ్వీతలంబు
నానుకొని క్రీడనొనరించ నేని యిదియు
దనరుస్మరచక్రనామ బంధంబుజాతి.

గీ. తామరసనేత్ర తనదు పాదములరెండు
నధిపునుదరమ్ముపై చేర్చి నతనియూరు
వులనువంచి భుజద్వయినొకటి గౌగ
లింపగ విదారితాఖ్యమై పెంపుచెందు.

గీ. కాంతతనయూరువులు రెండు గగనమందు
నిల్పి పవళించిన విభుండుచెలువరెండు
కురువులకు మధ్యముననుండి కూడనేని
సామ్యకరణంబుగానిది సంజ్ఞచెందు.

వ. ఇంక గూడిమారుండు మరియు నాజృంభితంబును సౌఖ్యంబును దను బంధంబును కరపాదంబును పాంచిర్ముఖంబును వర్ధచంద్రంబును పాంగంబునన సప్తవిధ బులనిమె నియ్యవి సర్వసాధారణంబులుగావని పలుకంబడియెను. అదిగూడ నేకచత్వారింశ ద్భేదములయ్యె నాసప్తభేదంబు లెట్టులనిన.—

గీ. చిగురుబోడియూరు యుగళంబుతనఫాల
భాగమందుజేర్చి పట్టియుండ
ప్రియుఁడుదాని బటువు పిఱుదులు గొనగను
జృంభితంబనంగ జెలువమీరు.

గీ. ఒకరొకరి వంక్షసందుల నొక్కరొకరు
పాదయుగళంబు గీలించి పవ్వళించి
ఒక్కరొకరి హస్తములుపట్టి యొప్పమీర
గూడి నాగాఖ్యబంధమై రూఢిగాంచు.

త. తరుణియు మ్రొగ్గవాలిన విధంబుననుండి
కరద్వయంబున్
చరణములానియుండ సరసన్ జఘనంబున
తత్కటిద్వయిన్
...దువుగగూర్చి మధ్యమ కరాబ్జములన్
బిగబట్టి కూడినన్

ధరయము చాపబంధమను నామముగాంచు
మహాద్భుతంబుగన్

గీ. ఉవిద బారసాచి యూరులునాగతి
పాదప్రసాచికాళ్ల బొటనవేళ్ల
నట్టికేళ్ల పట్టి బవళించ గరసాద
నామబంధమయ్యె సాముపలన.

క. పదములు గుదుర్లబిగుదుల
గదియించి శిరంబురెండు గరములశయ్యన్
గదియించియున్న తరుణిన్
గదిసిన ప్రాచీముఖంబు నానుతికెక్కున్.

గీ. ఊరుయుగముమింట నున్నతంబుగసాచి
కరయుగంబుచేత గటియుగంబు
బట్టిమీఁదికెత్తి బవళించి చెలిగూడఁ
నర్థచంద్రబంధ మనఁగనొప్పు.

ఉ. నారి వరాంగమందు మద
నధ్వజముంచి బిగించి యూరువుల్
చేరిచి చక్కఁగాంశయన సీమ
బరుండిన దాని మీఁదుగా
శౌరియు బవ్వళించి నిజ
జానులు జానులఁజేర్చి రొమ్మునం

జేరిచి మోము మోముపయి
జేర్చిరమింప సుపాంగకం బగుఁ.

వ. సుముద్గక, పరివర్తిత, సమాంగక నభిత్రిక సంపుటక వేణుక, కుక్కుటమానిత భేదంబుల దిర్యగ్బంధంబు లష్టవిధంబులై యుండు.

చ. కమలదళాక్షి దానభిముఖంబుగ బార్శ్వము
గాఁగ శయ్యపై
సమముగ భవ్వళింప హరిసంతసమందుచు
గౌఁగలించి చి
త్రముగ దదూరుమధ్యమున దానునిజోరుల
నిల్పి కాంతచూచు
కములబట్టిగూడగ రణంబుసముద్గక
నామమైతగుఁ

క. జగతిసముద్గకనామం
బగుకరుణమునట్లపురుష నంకద్వయ మ
ధ్యగమైతదూరువులపై
వగగానూరువులను నుంప పరివర్తమగుఁ

చ. ఒకరొకరంస భాగముల నొద్దికతో
తలలుంచి గట్టిగా
నొకరొక రాభిముఖ్యగ నుండియు గౌగిట
గ్రుచ్చిపట్టి తా

మొకరొకరూరుమధ్యముల
నూరులజొచ్చి రమింప గా
సమాంగకమను బంధమయ్యె హిమకాలము
లందిద యోగ్యమైతగున్

చ. పొలయులున్ లతాంగితన 3378
మోమునొసంగక పార్శ్వభాగ సం
వళితముగాశయింప బహు
వారమృదూక్తుల గుస్తరింపుచున్
చెలువుడు వెన్కభాగమున
చిన్నెలుచూపుచు బల్మిగూడినన్
జలగునభిత్రికంబనగ
జెల్వగుబంధము గాత్రవై ఖరిన్.

చ. చెలిపార్శ్వంబున బవ్వళించి కుమరై
చెలువుండు నుంత్తరం
బొలయుందాని పయిన్శయించి యొక
కా లూర్ధ్వంబుగా నైజజా
నులమీదన్ ఘటియించి తత్కటితటిన్
నూల్కొన్న మోదంబు
జల పాణిద్వయమంటి సంపుటకమై
చెల్వొందు సిద్ధాఖ్యణిన్.

Acc. No. 3378

చ. ఒకపార్శ్వంబున శయ్యమీఁద సతి
పన్నుండినన్ విబుధా మహీ
శుఁడు ముందై పన్నించి యొక్కపదమున్
లాగించి స్వోరస్థలిన్
సుకరంబై తగ సెజ్జ రెండవది య
చ్చోఁ జిప్పి క్రీడింప వే
ణుక సంజ్ఞంబగు ప్రౌఢకాంత కిది చె
న్నొందుం గళాధుర్యమై.

చ. ఎదురెదురై సతీపతుల హీనముదంబున బవ్వళించి యా
సుదతి పదద్వయంబు రమణుఁ డెక్కఁగఁ జిప్పి కటీతటిస్థలం
బొదవఁగఁ గౌఁగిలించి యల యుగ్మలినై జఘనంబు గాఁగటన్
నదియు బిగించి గూడు నది ఖ్యాతముగన్ ధరఁ గుక్కుటాఖ్యమై.

చ. సతియొక ప్రక్కపాటుగను శయ్యపయిన్ బవళించి యుండఁగా
పతివ నిజోరుమధ్యమున నడ్డముగాఁ బవళించియుండఁగా
బొతికిలఁ బెట్టి యొక్కటి మరొక్కటి మేనిపయిం ఘటించి న
మ్మతి రతి జేయుచు జెల్వఁగను మానితబంధమనన్ వసుంధరన్.

వ. ఇంక స్థితబంధంబులు: అవియు నెట్లనిన యుగపదం బును వితర్దితంబును మార్కటకంబును హుల్లితంబును సమ్మూళీ కరణంబును ప్రసృటంబును నుద్గ్రీవంబును జాఘనంబు ననను న్నది భేదంబులగు తల్లక్షణం బెట్లనిన.—

చ. ఒకపదమూరగాముడిచి యొక్కటిసాచి లతాంగిశయ్యపై
ప్రకటముదానురాగముల బల్మరుబల్మొనలూన జేయగా
నొకటవసింప తత్పదము లొయ్యనసాచిన దానిపైని జాం
ఘ్రికములు సాచి ముద్వ నదిక్రిందుగ గాముడుచుం గవుంగిటం
సకలవిలాసముల్దెలియ సంగతిగాయుగపాదమై తగుం.

మ. చెలిగూర్చుండగ గాగిటన్నిలిచి పార్శ్వభూత దేహంబుతో
జెలువుండున్నమితాంగుడై కటితటిం శీఘ్రంబుగా ద్రిప్పుచుం
బలుమారుం గళలంటుచుం గలంగుచో ప్రౌఢాంగనాకల్పితం
డలరుంధాత్రి వితర్దికాఖ్యకరణం బత్యంత సౌఖ్యార్థమై.

క. పురుషుడు తనజఘనముపై
దరుణింగూర్చుండనునిచి తంత్రజ్ఞుండై
సురతమొనరింప సతివెన్
దిరిగిన మార్కటమనంగ దెల్లంబయ్యెం

క. కరములు కరములచేతన్
వరునం బట్టుకొని రెండు పదతలముల ద
చ్చరణతలమ్ముల నానుక
కరణంగూర్చుండికూడ ఘట్టికమయ్యెం.

గీ. తరుణిపాదయుగము తనభుజ[illegible]ల[illegible]చి
నడుము బిగియబట్టి పడతి కెదుర[illegible]

గొంతికూరుచుండి కూడిననన్ముఖీ
కరణమనగ వినుతి గాంచుజగతి.

గీ. ఉవిదపాదయుగళ మురముపై యుంచక
కదలకుండ బిగియ కౌగిలించి
జఘనసీమతనదు చరణముల్విడికూడ
ప్రస్ఫుటాఖ్యమైన బంధమయ్యె.

గీ. గొంతుకూరుచుండి కోమలిచేతులు
వెన్కభాగమందు వేగనుంచి
ఊర్ధ్వముఖముగాగ నుండికూడంగను
ద్గ్రీవబంధమనగ దెలియబడియె.

గీ. నారితొడలమీద గూరుచుండి గళంబు
కౌగిలించిమేను గదియజేర్చి
శౌరియుండ దరుణి జఘనమెత్తి రమింప
జాఘనంబనంగ సంజ్ఞజెందు.

వ. ఇంక నైధీతిబంధంబులు, కూర్పరజానుకంబు, హరివిక్రమణంబు, ధ్రువలంబుగీర్తిబంధంబు పార్శ్వవేష్టితంబు ధ్రువంబు, అవలంబితంబు సంక్రామితంబు నన నయ్యవి యెన్మిది తెరగులు నవియు స్తంభభిత్తిభాగంబుల నానుకొని నిలిచియున్న కామినింగూర్చిపట్టుటంచేసి చిత్రబంధంబు లనంబరగునందు.

మ. సతిభిత్తిస్థలి జేరియుండవిభు
డచ్ఛంబైన ప్రేమంబునన్
మతినాహ్లాదముగూర్చ జానువులపై
నై జాంఘ్రులన్ నిల్పి కం
ఠతలంబున నయ్యంగన గాగలించి
యటుగూడన్ గామశాస్త్రజ్ఞుల
న్నతిగాగూర్పర జానుకం బనతగున్
నవ్యప్రభామోదతన్.

మ. తలిరుంబోడి మెరుం కంబముపయిం దా జేరియుండంగ గో
మలుడై నారశ నేయకుండఁ తన దిక్కున్మోపుబై యొక్క కా
ల్నిలువం జేరిచి ప్రక్కవాటఁ గరతి న్నిర్మించి మోదించినన్
జెలువొప్పున్ హరివిక్రమంబనగ సంభోగక్రియాధుర్యమై.

ఉ. కలికివిలాసభంగి దనకంఠము గాగిట బట్టి యుండగా
నలజఘనప్రదేశమున నానగమూరుల నిల్పి నేర్పుగా
సలలితలాఘవంబమర సాంద్రవనీతల సీమలందు వెం
పలరగ గూడ నికరనామాధ్యనుతంబగు కీర్తిబాధమై.

మ. కలుకం బంగరు భిత్తిభాగము
రమా కాంతుండు దా జేరి ని
శ్చలభంగిన్ గరయుగ్మమందు
సరసీజాతాక్షి పాదద్వయిన్

నిలువంబట్టిన నైజకంఠము
బిగన్ నిండారుకౌగిళ్ల దో
య్యాలి గూర్పన్ ద్వితలాఖ్య బంధమగు
సాంద్రానంద సంసాధ్యమై

చ. నతిజఘన ప్రదేశమున
జాతురిమీరగ గూరుచుండి సం
స్తుతగతిబాహ్య భాగమున
సొంపులు గుల్కగ రెండు చేతులన్
నతముగ గంఠ నద్ధములు
గాగదియుంచి గడంగికూడినన్
జతురిమ పార్శ్వ వేష్టితము
నావచియింతురు దీని నెంతయున్.

క. కంబము గట్టిన విత్తమున
నింబలముగదోవిదాన నిఘణత్వమునన్
కంబుగ్రీవం గూడము
దంబున నవటీవి ధాఖ్య దగుబంధమగున్.

గీ. అబలజఘనదేశమందు బాదములుంచి
గరయుగమునగళము గౌగలించి
డోలయూచినట్లు లీలగా గూడిన
ప్రౌఢిగాధృతాఖ్య బంధమయ్యె.

చ. తరుణిపదాంతరమ్మున పదద్వయిమానిచి వెన్కముల్లుగా
హారువుగ బాహుమూలముల యందులనిల్పి కుచద్వయంబుగా
గరములబట్టి మోవిగొని కామినితన్ను గరద్వయంబునన్
సారెకు పాంచకూడ నిది సంక్రమితంబను బంధమైచనున్.

న. ఇంక వ్యానతబంధంబుల జెప్పెద. నివీటితంబును, నిఘాతకంబును, జటావిలసితంబును, జుష్టంబును, ముదనంబును, విపరీతంబును, వరాహఘాతుకంబును, వృషాభిఘాతుకంబును, ధైనుకంబును, వైభవంబును, మార్జారీబంధంబును, నైణంబును, పారావతంబును, మాయూరంబును, ననయ్యవి పదునాల్గుతెరంగులు తెల్లముగాం బెట్లనిన:

చ. పొలతుక పాణిపాదముల భూమిపయిం దగనిల్పి యుండగా
జెలువుడు వెన్కభాగమున జిన్నెలుజూపిన వ్యానతంబు లౌ
నలఘుబహుప్రకారముల నావ్యలుపల్కరదెట్టులన్న నే
నెలమిని నారభూతము నేరిరచింతు రుచింపనెంతయున్.

క. తరుణీమణి తనువక్కిం
బిరుదులు కరయుగముచేత బిగబట్టిరపిం
హారియానుక్రీడించిన
హారునమర నివీటికాఖ్య మనుబంధమగున్

గీ. సాధనల నేర్పుజూపుచు జలజనేత్ర
వెనుకభాగంబులకునీడ్చి వేగగతుల
గదిసి రమియించిన నిఘాతకంబనంగ
కరణమగుశాస్త్రసరణి విఖ్యాతిమీఱ

క. తరుణీమణి తనపదముల
గరములగూడంగ జేర్చి కడువంగినచో
మురవైరినిలిచినిలిచియు
బిరుదన్ రమియింపదకట విలసితమయ్యెన్

క. పడతిపిరుందులవైదన
కడుపానిచి చంద్రవదన కడుపున గరముల్
కడుబిగియ గూర్చి గదులక
నడరన్ రమియింప బుష్పమున జెలువొందున్

క. చెలువుం దూరిక వెనుకన్
నిలుచుండగ బడతి దాను నెమ్మేనిమ్మం
గలికిన్వెక్కకు ద్రిప్పుచు
గలసిన విపరీతమనగ గరణంబయ్యె.

క. వనితపిరుందుల గృష్ణుడు
తనచేతులబిగియబట్టి తద్దయువేగం
బొనరగ గ్రిందుగదాకున్
గనకుండ వరాహాఘాతుకంబన బరగున్.

క. ఇరుపార్శ్వంబుల పదముల
పరిపరిగతి మార్చిమార్చి పైభాగమునన్
గురిగా దాకులుతాకుచు
గరము రమింపన్ వృషాభిఘాతుక మయ్యెన్

ఉ. చందనగంధిభూమిపయి సంగతిగా గరపాదపద్మముల్
పొందుపడంగనిల్పి కనుబొమ్మలజూపుచు కాళ్ల సందునన్
క్రిందుగజూడనాయకుడు . . . లన్ పైనిల్చి చేత లిం
పొందదదీయహస్తముల నూని రమించిన ధేనుకంబగున్.

చ. స్తనములు మోముదమ్మియును
ధారుణిపై దగజేర్చి యూనుచున్
వెనుకటిభాగ మూర్ధ్వముగ
నిల్పివధూమణి శ్రోత్ర దేశమం
దున వసియించియొక్క చెయితో
మదనధ్వజము నిల్పుచున్
దనియగగూడ నైభకరణంబున
నొప్పు విచిత్రవైఖరిన్

క. పదములుపిక్కలయందిడి
వదలకచెలివీపుమీద వ్రాలి కుచంబుల్
మదమొదవ గరపుటంబున
నదిమికదియనైణబంధ మననుతిగాంచున్

వ. మఱియు వీనియందు సుందరమును, మార్జాలంబును, గార్ద భంబును, నౌష్ట్రింబును, పౌండరీకంబును, మాహిషకంబును, ఏణాజంబును, భేరుండంబును, గారుడంబును మున్నగునవి గలవు. ఇవి యన్నియును భావమూషితంబులు గాన బలుకంబడవు. ఇంక విపరీతకరణంబు లెఱింగించెద నవి పురుషాయిత భ్రమద ఉద్గత ఉత్కర్మ ప్రేంఖాపదంబులన నమరియుండు.

చ. పురుషుడుభ్రాంతి జెంద
వువుబోడి బిరాననలేచి యూరువుల్
విరళముజేసి పైకొని చలింప
గుచద్వయముఁ బిరుందులుఁ
ఉరమురముఁ మొగంబు మొగ
మూని విభుండె దురాననీయగా
హారువమరంగగూడ బురు
షాయితబంధమునన్ నుతింగొనుఁ

చ. నిదురతమిఁ మురారియిక నేరుపుజూపక పవ్వళింపగా
ముదితవరాంగమధ్యమున మోహమునన్ బ్రియలింగముంచి
సమ్మదమునఁజక్రమట్ల దనమధ్యమమున్ గరపీనుద్రిప్పుచున్
గదలుట భ్రామరాఖ్యమనగాదగు బంధముగన్ జగమ్మునన్.

మ. చనుదోయిం గుడిరొమ్మునన్న
దిమి మించంగాగిటంబట్టి మా

దనియుంటఁ ధ్వజమానిసిల్పి
పలుమారుఁ ధూర్తసామీధవా
యనుచుఁ మోవిజూరుకు మొన్న
గురులాయాసంబుగా నీడ్చివఁ
దనికిందిట్టుచు గొట్టుచుఁ
గలియ బంధంబుద్ధతంబై తగఁ

చ. కురులునటించ జన్నుగవ
గుచ్ఛములల్లలనాడ గన్నులుఁ
వరముకుళ్రుతంబులును
గరంబులుమేను చమర్పగంతముఁ
దొరయుచుగూడి ఘల్కులు
సముద్ధతమై తగమేనుజున్మనఁ
హరిమరుదండమందు గునిపాడ
సముత్కలితాఖ్యమైతగుఁ.

గీ. శౌరిమీఁగాళ్ళపై దన చరణయుగము
నిల్పికరముల భుజములు నిక్కబట్టి
కలికియురొయ్యలయూగిన గతినిగూడ
వసుధప్రేంఖాపదంబను బంధమరయ.

వ. ఈవిపరీతబంధములలో హారిణియు, గర్భిణియు, గత
వనూతియు, ఋతువుగాగలకాంతలును, కృశాంగియు, జ్వర

తాంగియు, సుగంధికయును, వర్జింపబడుచున్నవని వాత్స్యాయనా దులు సెప్పిరి గాన నెరింగి సమయోచితంబుగ క్రీడింపవలయును.

క. కాముకులకు ప్రీతికరంబై సుకరంబై భోగయోగ్యమై యాకృతి
. . . చంద్ర తారకమై మెరయు ద్రిలింగకవులు సభలం జేయుర్.

పయోజనేత్రా జనసంపదారా నయాభివిద్యాకలన ప్రవీణా
భయార్తరక్షాంతకకృపాకరా శయాబ్జజాతోద్ధృతసత్ప్ర
పంచాసురము. [ పాగా.

కరాకరాజ్యశత్రువైరి కాంపభిన్నభాస్కరా
ధరాధరాత్మజాసమాన ధైర్యధుర్యమానసా
సురాసురాదిలోకవంద్య సూరిగేయసద్యశా
చరాచరానుకూలధర్మ సారభృత్ప్రచారణా.

మాలిని. సలలితగుణజాలా సత్కృతానందలోలా
విలసితబహులీలా విస్ఫురద్దానశీలా
అలఘుమతివిశాలా హారికీర్త్యాలవాలా
చలితవిమతసాలా సత్యవాక్యానుకూలా.

గద్య. ఇది శ్రీ గురుచరణారవింద మిళిందాయమానమానస నెల్లూరి వీరరాఘవామాత్యతనూభవ సూరమాంబా కుమార సంస్కృతాంధ్ర సాహిత్య సామ్రాజ్యసార్వభౌమ శివరామనామ ప్రణీతంబైన కాముకకళానిధియను కామశాస్త్రంబునందు సర్వంబును చతుర్థాశ్వాసము.